RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 407 | ఎడిటర్: చింతల రామకృష్ణ | మంగళవారం, జూలై 09 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-

**మంచిమాట**

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

# శాసన మండలి రద్దవుతుందా?



ఆయా రాష్ట్రాలు ఎగువ సభగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ఆర్టికల్ 169, 170, 171, 172 లో ఉన్న నిబంధనలను పాటించాలి. ఆర్టికల్ 171 ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా శాసనమండలి ఏర్పాటు చేయాలనుకుంటే అక్కడున్న శాసన సభ్యుల సంఖ్యలో 1/3 వంతుల సంఖ్యతో కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలి. అదే రాజ్యాంగంలో ఆర్టికల్ 172 లో ఇదే కౌన్సిల్ ఏర్పాటు కోసం మరో నిబంధన పొందుపరిచారు. ఎమ్మెల్యేల సంఖ్యలో 1/3 విభజించిన ఎమ్మెల్సీల సంఖ్య 40 కి తగ్గకూడదు. అంటే ఏ రాష్ట్రంలోనైనా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా 40 మంది ఎమ్మెల్సీలు ఉంటేనే అది సాధ్యమవుతుంది.

# కమిటీ ఏం తేల్చనుంది

- ఇద్దరు సీఎంల నిర్ణయం ఏంటి..
- సాగర్ జలాల పంపకాలు కొలిక్కివచ్చినట్లేనా..
- విభజన తర్వాత తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలు కొనసాగుతూనే ఉన్నాయి.
- అప్పట్లో ఏపీ సీఎం చంద్రబాబు- తెలంగాణ సీఎం కేసీఆర్ తొలిసారి భేటీ కాగా.. ఆ తర్వాత.. జగన్- కేసీఆర్ సమావేశమయ్యారు..
- తాజాగా.. చంద్రబాబు- రేవంత్‌రెడ్డి మీట్ అయ్యారు
- మూడు సార్లు కూడా విభజన సమస్యలే అజెండాగా సమావేశాలు నిర్వహించడం..
- విడిపోయి పదేళ్లు గడిచిన విభజన సమస్యలు మాత్రం కొలిక్కి రాలేదు



హైదరాబాద్

మూడు టర్మ్‌ల భేటీలు.. అప్పుడు- ఇప్పుడు.. విభజన సమస్య లే అజెండా.. ఎస్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలు కొనసాగుతూనే ఉన్నాయి. అప్పట్లో ఏపీ సీఎం చంద్రబాబు- తెలంగాణ సీఎం కేసీఆర్ తొలిసారి భేటీ కాగా.. ఆ తర్వాత.. జగన్- కేసీఆర్ సమావేశ మయ్యారు.. తాజాగా.. చంద్రబాబు- రేవంత్‌రెడ్డి మీట్ అయ్యారు. మూడు సార్లు కూడా విభజన సమస్యలే అజెం డాగా సమావేశాలు నిర్వహించడం.. సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఇంతకీ.. మూడు టర్మ్‌ల భేటీల్లో తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు ఏ మేరకు కొలిక్కి వచ్చాయి?.. తాజా సమావేశంలో సాధించిన పురోగతి ఏంటి?.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి పదేళ్లు గడిచిపోయింది. కానీ.. ఏపీ, తెలంగాణ మధ్య విభజన సమస్యలు మాత్రం కొలిక్కి రాలేదు. దాంతో.. నాటి నుంచి నేటి వరకు తెలుగు రాష్ట్రాల సీఎం సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. 2014- 2019 మధ్య అప్పటి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నాటి తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ కలిపారు. జూన్ 23, 2015న హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఈ భేటీ జరిగింది. అప్పుడు ఏపీ, తెలంగాణ



## విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

- ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది
- సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ
- అరకొర వసతులు, టీచర్ల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, దుస్తుల కొరత, తాగునీటి కొరత, వేతనాల చెల్లింపు ఆలస్యం తదితర సమస్యలు తెలంగాణ విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయి
- విద్యాశాఖ నిర్వర్తిస్తున్న మీరు, రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు తప్పా.. ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదు



## కమనీయం, రమణీయం.. జగన్నాథుడి రథోత్సవం

- కోలాహలం.. జగన్నాథుడి రథయాత్ర
- భక్తులతో నిండిపోయిన పూరీ వీధులు
- ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ రఘుబర్‌దాస్, సీఎం మోహన్ చరణ్ మాంఝి
- 53 ఏళ్ల తరువాత రెండు రోజులపాటు పూరీ జగన్నాథుడి రథయాత్ర

# ప్రిలిమ్స్ ఫెయిలైన అభ్యర్థులు నిరుత్సాహపడొద్దు



- జూన్ 9న తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణ
- ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- మెయిన్‌కు అర్హత సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- అక్టోబరు 21-27 మధ్య జరిగే మెయిన్స్ పరీక్షలో మీరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నా..

హైదరాబాద్

గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాల విడుదలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. గ్రూప్-1 మెయిన్స్ కు అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులకు శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. అక్టోబరు 21-27 మధ్య జరిగే మెయిన్స్ పరీక్షలో మీరు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు. ఇక, ప్రిలిమ్స్ లో విజయం సాధించలేకపోయిన అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం, దానికోసం ప్రయత్నించడం,



## కోట్ల రూపాయల మోసం


- అడ్డంగా దొరికిన మాజీ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఏజెంట్లు
- ఓ ముఠా రూ.2,500తో ఫోన్ డేటా కొనుగోలు చేసి దేశ వ్యాప్తంగా కోట్ల రూపాయల ఘరానా మోసం
- ఫేక్ బీమా పాలసీలు, లోన్స్ అమ్మిన తొమ్మిది మంది మహిళలు సహా 11 మందిని అరెస్టు
- దేశవ్యాప్తంగా చాలా మందిని ఈ ఉచ్చులోకి దింపి మోసం చేశారు.

## నేటి నుంచి పాఠశాలల్లో వన మహోత్సవం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఇతర పాఠశాలల్లో వనం మహోత్సవ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మొక్కలు నాటాలని, వాటిని కాపాడుకునేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు దత్తత తీసుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో మొక్కలు నాటే విధానం అందరికీ తెలుసునని వారు ప్రతి పాఠశాల నందు ప్రైవేటు గాని గవర్నమెంట్ పాఠశాలలోనైనా మొక్కలు నాటి వాటిని ఎండగాలం సంరక్షించుకునే బాధ్యత ఆయా ఉ పాధ్యాయులు విద్యార్థులు తీసుకోవాలని ఆయన వివరించారు.

## సంగారెడ్డి టీఎస్ఐఐసి చైర్పర్సన్ గా నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: టీఎస్ ఐ ఐ సిచైర్ పర్సన్ గా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత మార్చి లోని గత మార్చి లోని చైర్మన్గా ఇవ్వవలసిన పదవి ఎన్నికల కోడ్ రావడంతో ఎన్నికల నేపథ్యంలో జీవోను విడుదల చేయలేదు తాజాగా సోమవారం జీవోను పాత డేట్ లోనే విడుదల చేశారు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగున్నారు. టీఎస్ఐఐసి చైర్ పర్సన్ గా నియమించినందుకు నిర్మల జగ్గరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఇచ్చిన పదవిని నమ్మకంగా నిలబెట్టుకుంటామని ఆమె తెలిపారు. కష్టపడి పని చేసే వారికి ఈ పదవులు ఇచ్చిన సరియైన పద్ధతిలో చేస్తామని సంగారెడ్డిలో గట్టిగా నిలబడి చేయగల సత్తా ఉన్న నిర్మల జగ్గారెడ్డి సరియైనదని ఆమె పార్టీలో గట్టిగా తిరగలిగే సోమత ఉందని ఇచ్చినందుకు సంగారెడ్డి ప్రజలందరూ గర్వపడేలా ఉందని తెలిపారు.

## సంగారెడ్డి ఇన్స్పైర్ మనకోసం దరఖాస్తుల ఆహ్వానం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించనున్న ఇన్స్పైర్ కార్యక్రమం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుంచి ప్రతి పాఠశాలకు పంపే ప్రత్యేక లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దీనిపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సెప్టెంబర్ 15 చివరి తేదీని తెలిపారు. విద్యార్థులు అనుసరిస్తున్నటువంటి వాళ్ల యొక్క ఆసియా సాధన కోసం సైన్స్ టెక్నాలజీ వాళ్ళ ఇన్సూరెన్స్ ఎట్లా ఉంటుందని విధానంతో ఉపాధ్యాయులు వాళ్లని సైన్స్ ఫేర్ కు సిద్ధం చేయాలని తెలిపారు. ఇలాంటి అప్పుడు విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను గ్రహించి వారి ప్రత్యేకత తెలుసుకొని ఉ పాధ్యాయులు అవగాహన కల్పించి ముందుకు నడిపించాలని తెలిపారు.

## జిన్నారం లో ఘనంగా వైయస్సార్ జయంతి



జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలంలో దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతిని పరిష్కరించుకొని మధారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో వైయస్సార్ చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి ఉ పాధ్యక్షులు రాజు గౌడ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్మెంట్ ,ఉచిత విద్యుత్తు వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్ఆర్ ప్రవేశపెట్టన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు డా ఎఎ వైఎస్ఆర్ ఎప్పటికి తమ గుండెల్లో పెట్టుకుంన్నారు . పేదల కోసం పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరువులు వైయస్సార్ అభిమానులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ స్మారక విద్యానికేతన్ , పాపారాయ విద్యాలయం పాఠశాల విద్యార్థుల వన మహోత్సవ కార్యక్రమం






మేడ్చల్ వాస్తవ తెలంగాణ: మేడ్చల్ పట్టణం లోని పీవీ మరియు లక్ష్మమ్మ పాఠశాల విద్యార్థులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పట్టణంలోని పలు కూడళ్లలో ప్లకార్డులు పట్టుకొని మానవ మనుగడకు చెట్లే జీవనాధారం, చెట్లు నాటడం మనందరి బాధ్యతఅనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మమ్మ స్మారక విద్య నికేతన్ పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ నేటి సమాజానికి చెట్లు ఎంతో ప్రాముఖ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. అశోకుడు లాంటివారు నాటి కాలంలో ఎన్నో చెట్లనే నాటారని అవే ఇప్పుడు మనల్ని రక్షిస్తున్నాయని అన్నారు. నేటి వృక్షం రేపటి మహావృక్షంగా తయారవుతుందని తెలిపారు.

ప్రభుత్వం కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు.చెట్లు నాటడమే కాకుండా వాటిని రక్షించడం కూడా మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల చేత ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుమార్ యాదవ్, సంతోష్ గౌడ్, పాఠశాల యాజమాన్యం రామేశ్వర్ రెడ్డి, నర్సింలు గౌడ్, ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, ముల్క గౌడ్ పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని తాతాచారి కాలనీ కమ్యూనిటీ హాల్, ఎరుకల బస్తి కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్స్ పనులను కార్పొరేటర్ మహేశ్వరి తో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్స్ పనులు పూర్తి కాలేదు అని, పనులన్నీ త్వరగా పూర్తి చేయాలనీ, కమ్యూనిటీ హాల్స్ పనులు పూర్తి చేసి అసోసియేషన్స్ వారికి అధీనం చేయాలనీ జి.హెచ్.యం.సి అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా మాతాజీనగర్ లోని డ్రైనేజీ మరియు రోడ్లు పనులు కూడా త్వరగా పూర్తి చేయాలనీ రాబోయే వర్షాకాలం లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని అధికారులకు ఆదేశించారు. బేగంపేట్ డివిజన్ లోని అసోసియేషన్స్ మరియు జి.హెచ్.యం.సి. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్, నరేష్, ప్రవీణ్, జిహెచ్ఎంసి అధికారులు వాటర్ వర్క్ అధికారులు ఎలక్ట్రికల్ అధికారులు,నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ నియోజకవర్గం లో సోమవారం దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైయస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్, టి పి సి సి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం లక్ష్మయ్య, వైఎస్ అభిమాన సంఘం నాయకులు వైయస్సార్ అభిమాన సంఘం నాయకులు శివారెడ్డి, నారాయణరెడ్డి, కటిక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, అరవింద్ రెడ్డి, బి ఎల్ ఎన్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, ఉ పేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ ల సారధ్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సంజీవరావు, మేకల మైఖేల్, సునీల్ యాదవ్, తమ్మినేని ప్రవీణ్, అబ్దుల్ బాకీ, పొడుగు అప్పారావు, పిడికిటి గోపాల్ చౌదరి, బొత్స మల్లేశ్వరరావు, మణి తదితరులు పాల్గొన్నారు.

## మరచిపోలేని మహానేత మాజీ సీఎం వైయస్సార్: నీలం మధు ముదిరాజ్





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంక్షేమంలో తనకు తానే సాటి అంటూ ప్రజలందరికీ అభివృద్ధి పలాలు అందించిన మరిచిపోలేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సంక్షేమ సారధిగా ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ కే దక్కుతుందన్నారు. రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ఉచిత విద్యుత్ని ప్రవేశపెట్టడంతోపాటు ఒకే దఫా రుణమాఫీ చేయడమే కాకుండా సాగునీటి రంగాన్ని బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. పేద విద్యార్థులకు ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ ప్రవేశ పెట్టి ఉన్నత విద్య కలను సాకారం చేశారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికి కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రజావాణిలో 74 ఫిర్యాదులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ప్రజావాణి దరఖాస్తులను కలెక్టర్ వల్లూరు క్రాంతి వినతి పత్రాలను స్వీకరించారు. 74 మంది తమ ఫిర్యాదులను కలెక్టర్కు సమర్పించారు. సంబంధిత ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఇంతకుముందు ఇచ్చినటువంటి ఫిర్యాదులు సరి కావడంతో కాకపోవడంతో కలెక్టర్ గారికి రైతులు వచ్చి విన్నవించుకున్నారు. ప్రతివారం వచ్చినటువంటి ప్రజావాణి కార్యక్రమంలోని దస్తావేజులన్నీ ఎక్కడ పెడుతున్నారు ఏం చేస్తున్నారని విధంగా రైతులు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి అప్పుడు అధికారులు వెంటనే పరిష్కరించాలని లేదా వాటిని తిరస్కరించి వారి వారికి పంపించాలని తెలిపారు.

## నూతన ఆవిష్కరణకు జిల్లా వేదిక కావాలి.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నూతన ఆవిష్కరణకు సంగారెడ్డి జిల్లా వేదిక కావాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం పై సోమవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, గ్రామాల్లో ఇన్నోవేషన్ పై ప్రచారం చేయాలని చెప్పారు వ్యవసాయం, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఉన్నటువంటి మహిళా సంఘాలకు తగిన ప్రోత్సహించి చిన్న తరహా పరిశ్రమలకు ఆవిష్కరణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నిరుద్యోగతకు సూక్ష్మచెన పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహించాలని వ్యవసాయం నుంచి అధిక దిగుబడులు పొందే మార్గం చూపించాలని ఆమె తెలిపారు.

## ఉద్యోగులు కార్మికుల భద్రత కోసమే సెక్యూరిటీ కౌన్సిల్ ఎస్పీ రూపేస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల భద్రత ట్రాఫిక్ నియంత్రణ కోసం సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రూపేష్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సంస్థ పనిచేస్తుందని చెప్పారు. పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ మర్యాదపూర్వకంగా భద్రత ఏర్పాటు కోసం ఉద్యోగులతో సంబంధిత అధికారులను ఉంచాలని తెలిపారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ హద్దు మీద కుండా ఉండాలని ఎస్పి రూపేష్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరావు డిఎస్పీ లు పాల్గొన్నారు.

## గుమ్మడిదల ప్రత్యేక అధికారిగా అఖిలేష్ రెడ్డి



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: స్థానిక గుమ్మడిదల మండల ప్రత్యేక అధికారిగా అఖిలేష్ రెడ్డి ఇన్చార్జి తీసుకున్నారు. స్థానిక ఎంపీడీవో ఉమాదేవి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చంతో స్వాగతించారు.ఆయన మాట్లాడుతూ మండల అధికారులు నాయకుల ప్రజల సహకారం తో పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాట తప్పదు

**– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేత మామిడి సోమయ్య**






వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను తక్షణం పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా జాప్యం చేస్తే జర్నలిస్టుల పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు, హెల్త్ కార్డుతో ఉచిత వైద్య ఆరోగ్య సదుపాయం కల్పించాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని అన్నారు. జర్నలిస్టులు హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, కౌన్సిల్ సభ్యుడు ఉమామహేశ్వర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహ్మద్ రఫీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నర్సింహ్మ, కార్యదర్శి జి.గోపాల్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పసుపుల శ్రీనివాస్, వెంట్టకాడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు మూడో వారంలో జిల్లా మహాసభ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా తృతీయ మహాసభ ఆగస్టు మూడో వారంలో నిర్వహించాలని జిల్లా కార్యవర్గం నిర్ణయించింది. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలివ్వాలని, హెల్త్ కార్డుల, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్యవర్గం తీర్మానించింది.

# వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి పూలమాలవేసి నివాళులర్పించిన

**– కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి**



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , మిద్దెల యాదిరెడ్డి,పోచి మహేష్ ముదిరాజ్,చింతకింది సురేష్, గడ్డమీది భరత్ గౌడ్,ఇరుగు రాధ కృష్ణ, అర్కల విజయ్ గౌడ్,బత్తుల చిరంజీవి,ప్రదీప్ కుమార్,బండ్ల విజయ్ కుమార్,మిద్దెల సీతారాం రెడ్డి,వెంకట్ రెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్కూల్ మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు




మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మహిపాల్ రెడ్డి భవిషత్తు నాయకుడు అని రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ లు అన్నారు.సోమవారం మనోహరాబ్ మండల కేంద్రం లో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ చిట్కూల మహిపాల్ జన్మదినంను పురస్కరించుకొని సిఎంఆర్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని బాణా సంచా,అభిమానుల కేరింతల మధ్య కేక్ కట్ చేయించి సన్మానించారు.

అనంతరం మాట్లాడుతూ ప్రజల నాయకుడు మహిపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# తూప్రాన్ మున్సిపల్ పరిధిలో తై బజార్ రద్దు చేయాలి..



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలో జీవనోపాధికి మరే గత్యంతరం, ఎలాంటి జీవనాధారం లేకపోవడం వల్ల ఆత్మగౌరవాన్ని, మానవ హుందాతనాన్ని చంపుకొని తూప్రాన్ మున్సిపల్ పరిధిలో అనేకమంది వ్యక్తులు, అనేక కుటుంబాలు అత్యంత క్రిందకు దిగజారి రోడ్ల పైన లేదా రోడ్లకు ఇరువైపులా తమ బతుకు బండిని నెట్టుకు వస్తున్న వారిపైన తూప్రాన్ మున్సిపాలిటీ తై బజారు పేరుతో, పన్నుల పేరుతో, రుసుముల పేరుతో డబ్బులు వసూలు రద్దు చేయాలని సామాజిక వేత్త శ్రీనివాస్ చారి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మైను దింపు కు ఫిర్యాదు చేశారు అధిక వడ్డీలకు గత్యంతరం లేక కూరగాయలు, పండ్లు, ఇతర సామాగ్రి కొనుగోలు చేసి తల పైన, తోపుడు బండ్ల మీద, సైకిళ్ల మీద, ఆటోల మీద అమ్ముకుంటూ జీవనోపాధి పొందుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో చేస్తున్న తై బజార్ వసూళ్లను రద్దు చేయాలని తైబజారు వేలందారులు రోడ్ల పైన వ్యాపారాలు చేసే అందరి పైన చేస్తున్న అధిక, అక్రమ, అవినీతి వసూళ్లను నియంత్రించి, వారిపై తగిన చర్యలు తీసు కోవాలని ప్రభుత్వం నిర్దేశించిన రుసుములను మాత్రమే వసూలు చేస్తూ దానికి తగిన రసీదును తప్పకుండా ఇచ్చే ఏర్పాట్లు చేయాలని రసీదు ఇవ్వకుంటే తై బజారు రుసుము చెల్లించవద్దు అంటూ మార్కెట్ పరిధిలో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రచారం నిర్వహించాల నీరసీదులు ఇవ్వకపోవడం, అధిక రుసుములు వసూలు చేయడం నేరంగా పరిగణించి కేసులు నమోదు చేయాలని తై బజారు వేలందారులు రైతుల పైన, వ్యాపారుల పైన, ఇతర అన్ని రకాల సామాగ్రి అమ్మకందారులతో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించేలా చూడాలని తెలిపారు. అమ్మకందారులపై జరిగే అన్ని రకాల దౌర్జన్యాలను తీవ్రమైన నేరంగా పరిగణించి స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించి, రక్షణ కల్పించాలని ఇతర అన్ని రకాల అమ్మకందారుల హక్కులను చట్టపరంగా పరిరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారుల పైన ఉన్నదనే విషయాన్ని మరవరాదన్నారు

తూప్రాన్ రద్దుచేసి కూరగాయల వ్యక్తిలకు ఉపశమనం కల్పించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయినుద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు

# జన్మదిన శుభాకాంక్షలు మహిపాల్ అన్న

**– ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మన్నే ధర్మేందర్**



వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : చిట్కుల మహిపాల్ రెడ్డి భవిషత్తు నాయకుడు అని మనోహరాబాద్ మండల మాజి తాజా కొనయిపల్లి పిటి ఉప సర్పంచ్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మన్నే ధర్మేందర్ ముదిరాజ్ అన్నారు.సోమవారం మనోహరాబ్ మండల కేంద్రం లో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ చిట్కూల మహిపాల్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని సిఎంఆర్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని బాణా సంచా,అభిమానుల కేరింతల మధ్య కేక్ కట్ చేయించి సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజల నాయకుడు మహిపాల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.వీరితో పాటు పలువురు మండల,జిల్లా నాయకులు పాల్గొన్నారు

# ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు మహిపాల్ రెడ్డి





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : యువ నాయకుడు చిటుకుల మైపాల్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో తన సేవలు అందించాలని దేవుని కోరుకున్నట్లు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మైపాల్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మనోహరాబాద్ లో శివం గార్డెన్ లో జరిగిన అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు కష్టాలలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడిగా ప్రజలు మన్ననలను పొందిన నాయకుడు మహిపాల్ అని అన్నారు ప్రజలలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ తనకంటూ ప్రజలలో గుండెల్లో మంచి స్థానాన్ని సంపాదించాడని అన్నారు ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీలకతీతంగా బి ఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ ప్రముఖ నాయకులు శాలువతో సన్మానించారు మైనంపల్లి హనుమంతరావు తుంకుట నర్సారెడ్డి సంవత్సరంలో భారీ కేకును కట్ చేసి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి బిజెపి మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి రామ్మోహన్ గౌడ్ బిజెపి రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నెత్తి మల్లేష్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ మండల ఉపసర్పదల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు ధర్మేందర్ మైనార్టీ నాయకుడు జావేద్ యూత్ నాయకులు కో డి ప్యాక నారాయణ గుప్తా విశ్వరాజ్ రాహుల్ రెడ్డి వెంకట్ రెడ్డి తూప్రాన్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు భగవాన్ రెడ్డి శ్రీహరి లక్ష్మీనరసింహ గౌడ్ మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ కృష్ణ రాజు కృష్ణమూర్తిలతో పాటు తూప్రాన్ మనోహరాబాద్ చేగుంట వెల్దుర్తి శివంపేట్ మేడ్చల్ హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రముఖ నాయకులు .


# విద్యార్థులకు గుడ్‌న్యూస్.. జులై నెలలో భారీగా సెలవులు



వాస్తవ తెలంగాణ న్యూస్: గత నెల రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి. విద్యార్థులంతా మళ్లీ స్కూళ్ల బాట పట్టి దాదాపు నెల గడుస్తోంది. పాఠశాలలతో పాటు ఇంటర్ కళాశాలలు కూడా స్టార్ట్ అయ్యాయి. ప్రస్తుతం డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, కోర్సుల అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఇక పిల్లలకు హాలీడేస్ అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. కాగా స్కూలు ఆరంభం రోజే ఈ ఏడాది పాఠశాలలకు ఎన్ని సెలవులు ఉన్నాయని ముందుగానే కాలెండర్లో చూసుకునే విద్యార్థులున్నారు. మరీ జులై నెలలో తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలకు, కళాశాలలకు భారీగానే సెలవులు వస్తున్నాయి. సాధారణ సెలవులతో పాటు పండుగ హాలీడేస్ ఏయే తేదీల్లో హాలీడేస్ వచ్చాయో ఇప్పుడు చూద్దాం.. ముందుగా నేడు జులై 7 వ తేదీన–ఆదివారం హాలీడే వస్తుంది. 13 వ తారీకు రెండో శనివారం. మళ్లీ 14 న ఆదివారం వస్తుంది. ఈ రెండ్రోజులు పాఠశాలలు బంద్ కానున్నాయి. ఇక జులై 21, 28 ఆదివారాలు. జులై 27న బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించింది. జులై 17 వ తేదీన (బుధవారం రోజు) మొహర్రం రోజున కూడా పాఠశాలలకు హాలీడే రానుంది. ఇలా సాధారణ సెలవులతో కలుపుకుని మొత్తంగా ఈ నెల మొత్తం 7 రోజులు హాలీడేస్ వస్తున్నాయి.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి మరచిన వెల్దుర్తి మండల కాంగ్రెస్ కార్యకర్తలు





మెదక్,వెల్దుర్తి,వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి చేయని కాంగ్రెస్ నాయకుల పై, కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అభిమానులు .ఆయన జయంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి తరఫున మండలంలోని నాయకులు, కార్యకర్తలు ఎంతో అభివృద్ధి లోకి వచ్చినప్పటికీ ఆయన వర్ధంతిని మరవడం శోచనీయ మని వారు వాపోతున్నారు .ఉదయం నుండి సాయంత్రం వరకు కాంగ్రెస్ నాయకుల్లో ఎవరికైనా జయంతి గుర్తుకు వస్తుందని ఎంతోమంది అభిమానులు ప్రజలు హొచూసినప్పటికీ అభిమానులు ప్రజల ఆశలు బూడిదలో పోసిన పన్నీరు అయినదని మండల ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాది అని చెప్పుకునే నాయకులకు ,కార్యకర్తలకు చైతన్యం రావాలని వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి మరచిన వెల్దుర్తి మండల నాయకులపై అధిష్టానం ఏం చేయబోతుందో వేచి చూడాలని అని అభిమానులు అన్నారు

# దివంగిత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన లావణ్య



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం త్రినేత్రం న్యూస్ ప్రతినిధి: రామగిరి మండలం కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య మాజీ జెడ్పిటిసి గంట వెంకట్ రమణారెడ్డి యువజన నాయకుడు బంకు మల్లేష్ గౌడ్ మండల్ కిషన్ సేల్ అధ్యక్షుడు శ్రీనివాసు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# కరాచీ పౌరులకు జర్మనీ ఎంబసీ మూసివేత



పాకిస్థాన్‌లోని కరాచీలో జర్మనీ రాయబార కార్యాలయం అక్కడి పౌరులకు సేవల్ని నిలిపేసింది. కేవలం ఐరోపా సమాఖ్య పౌరులకు మాత్రమే ఇకపై సేవలందించనున్నట్లు ప్రకటించింది. భద్రతాకారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గడచిన కొన్ని రోజులుగా కరాచీవ్యాప్తంగా విదేశీయులు, పోలీసు అధికారులపై ఉగ్రదాడులు తీవ్రంగా పెరిగాయి. ఈక్రమంలోనే జర్మనీ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# విద్యా వ్యవస్థపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. అరకొర వసతులు, టీచర్ల కొరత, పాఠ్యపుస్తకాల కొరత, దుస్తుల కొరత, తాగునీటి కొరత, వేతనాల చెల్లింపు ఆలస్యం తదితర సమస్యలు తెలంగాణ విద్యావ్యవస్థను పట్టిపీడిస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ నిర్వర్తిస్తున్న మీరు, రాజకీయ అంశాలకు మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు తప్పా.. ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదన్నారు.

అధికారంలోకి వచ్చిన ఏడునెలల సమయంలో కొత్తగా చేసిందేమీ లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం చేస్తున్నవి కొనసాగించడంలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలన టీచర్లకు, విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 'మన ఊరు– మన బడి' అనే మహోన్నత కార్యక్రమాన్ని



ప్రారంభిస్తే, దాన్ని కొనసాగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యానికి బదులు ముక్కిన బియ్యంతో భోజనం పెడుతున్నారని.. విద్యార్థుల పౌష్టికాహారం కోసం అందించే కోడి గుడ్ల బిల్లులు సైతం చెల్లించని పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ ఇవ్వకుండా ఒకే జత బట్టలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నది ప్రభుత్వం

అంటూ మండిపడ్డారు. ఒక్క విద్యార్థి కూడా ఆకలితో అలమటించవద్దనే మనవతా దృక్పథంతో గత ప్రభుత్వం 27వేల పాఠశాలల్లో ప్రారంభించిన 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కించింది, మరోవైపు సకాలంలో వేతనాలు అందక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో పాఠశాలల్లో దోమలు, ఈగలు ముసురుతున్నాయి. ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయకపోవడంతో సిలబస్ ప్రకారం, పాఠ్యాంశాలు పూర్తి కావడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో అంధకారం అలుముకుంటున్నది. పాఠశాల విద్యావ్యవస్థను ఇన్ని సమస్యలను చుట్టుముట్టినా మీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం బాధాకరమన్నారు. భావిభారత పౌరులను తయారుచేసే పాఠశాలల నిర్వహణను గాలికి వదిలేయడం విద్యాభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి లేమికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పాఠశాల విద్యను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్యలను పరిష్కరించాలని బహిరంగ లేఖలో డిమాండ్ చేశారు.

# కమిటీ ఏం తేల్చనుంది

-మొదటిపేజీ తరువాయి

మధ్య నీళ్లు–నిప్పుగా మారిన నాగార్జునసాగర్ డ్యామ్ విషయంలో చంద్రబాబు, కేసీఆర్‌లను కలిపి చర్చలు సాగేలా చేశారు నరసింహన్. నాడు నాగార్జునసాగర్ జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య తలెత్తిన జల జగడాన్ని తీర్చడానికి అప్పటి గవర్నర్ నరసింహన్ చొరవ తీసుకుని ఆ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**విభజన సమస్యలపై కేసీఆర్– జగన్ మధ్య చర్చలు**

ఇక.. 2019 ఎన్నికల్లో గెలిచాక, తన ప్రమాణ స్వీకారానికి రావాలంటూ ఆనాటి తెలంగాణ సీఎం కేసీఆర్‌ను అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆహ్వానించారు. ఆ తర్వాత.. 28 మే, 2019న జగన్ దంపతులు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ క్రమంలోనే 2019లో అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ మధ్య మొదటిసారి విభజన సమస్యలపై చర్చ జరిగింది. జూన్ 26, 2019న హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి జగన్ వెళ్లగా.. అప్పుడు ఇద్దరి మధ్య విభజన సమస్యలపై చర్చలు జరిగాయి. ఆ తర్వాత రెండోసారి కేసీఆర్‌ని కలిశారు నాటి ఏపీ సీఎం జగన్. రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, నీటి పంపకాల గురించి చర్చించారు. జనవరి 13, 2020న కూడా హైదరాబాద్‌లో కేసీఆర్ నివాసానికి వెళ్లిన జగన్ నీటి పంపకాలు, గోదావరి జలాల తరలింపుపై కూడా ఇద్దరు నేతల మధ్య చర్చలు జరిగాయి.

**చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ.. ఉన్నతస్థాయి కమిటీ తేల్చకుంటే.. మంత్రులతో మరో కమిటీకి నిర్ణయం**




ఇదిలావుంటే.. తాజాగా మరోసారి తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ హైదరాబాద్ వేదికగా జరిగింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కలిశారు. ఏపీ, తెలంగాణ ప్రజలు ఆసక్తిగా చూసిన ఇద్దరు సీఎంల సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. సుమారు రెండు గంటల పాటు సాగిన సమావేశంలో విభజన అంశాలతో పాటు.. పదేళ్లుగా చర్చలు జరుగుతున్నా తేలకుండా ఉన్న విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల సీఎంలు చర్చించారు. ప్రధానంగా.. ఏపీ, తెలంగాణ మధ్య వివాదంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు వారాల్లో ఈ కమిటీ సమావేశం కానుంది. ఉన్నతస్థాయి కమిటీ భేటీ తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకుంటే.. మంత్రుల స్థాయిలో మరో కమిటీ ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం ఆసక్తిగా మారింది.

మొత్తంగా.. ఏపీ, తెలంగాణ సీఎంల మధ్య విభజన సమస్యలే అజెండాగా సాగిన మూడు దఫాల భేటీల్లోనూ క్లారిటీ రాకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మరి.. కమిటీలు ప్రకటించిన నేపథ్యంలో విభజన సమస్యలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో చూడాలి.

# శాసన మండలి రద్దవుతుందా?

**హైదరాబాద్ :** తెలంగాణ శాసన మండలి ఉనికే ప్రమాదంలో పడిందని సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ ఎంపీ వినోద్ కుమార్. రాజ్యాంగం 171 సెక్షన్ ప్రకారం ఎవరైనా కోర్టుకు వెళితే వెంటనే కౌన్సిల్ రద్దయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇంతకీ సడన్ గా తెలంగాణ శాసన మండలికి వచ్చిన ప్రమాదం ఏంటి..? ఆయా రాష్ట్రాలు ఎగువ సభగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ఆర్టికల్ 169, 170, 171, 172 లో ఉన్న నిబంధనలను పాటించాలి. ఆర్టికల్ 171 ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా శాసనమండలి ఏర్పాటు చేయాలనుకుంటే అక్కడున్న శాసన సభ్యుల సంఖ్యలో 1/3 వంతుల సంఖ్యతో కౌన్సిల్ ఏర్పాటు చేసుకోవాలి. అదే రాజ్యాంగంలో ఆర్టికల్ 172 లో ఇదే కౌన్సిల్ ఏర్పాటు కోసం మరో నిబంధన పొందుపరిచారు. ఎమ్మెల్యేల సంఖ్యలో 1/3 విభజించిన ఎమ్మెల్సీల సంఖ్య 40 కి తగ్గకూడదు. అంటే ఏ రాష్ట్రంలోనైనా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా 40 మంది ఎమ్మెల్సీలు ఉంటేనే అది సాధ్యమవుతుంది. అందుకోసం కచ్చితంగా 120 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే ఆ రాష్ట్రంలో కౌన్సిల్ ఉండే అవకాశం ఉంది. ఇందువల్లనే గోవా, జార్ఖండ్ లాంటి చిన్న రాష్ట్రాలలో శాసనమండలి లేదు.ఇక రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ శాసన సభ్యుల సంఖ్య 119. కానీ అప్పటికి ఉన్న చట్ట ప్రకారం ఒక నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యే కలుపుకుంటే 120 కి చేరింది. దీంతో 40 మందితో శాసనమండలి ఏర్పాటు చేశారు. కానీ ఆ తర్వాత 2018లో కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ శాసనసభ్యుల విధానాన్ని రద్దు చేసింది. దీంతో మొన్నటి అసెంబ్లీ 119 మంది సభ్యులతోనే మొదలైంది. ఇలా 119 లో 1/3 చేస్తే 39 మంది శాసనమండలి సభ్యులు మాత్రమే వస్తారు. కనీసం 40 మంది ఉంటేనే శాసనమండలి ఉండాలని చట్టానికి ఇది విరుద్ధంగా ఉంటుందనేది మాజీ ఎంపీ వినోద్ వాదన.ఇప్పుడు ఎవరైనా కోర్టుకు వెళ్తే శాసనమండలి రద్దడం ఖాయమని అందుకే ఆయన చెప్తున్నారు. తెలంగాణ శాసనమండలి మనుగడ ప్రమాదంలో పడింది అంటున్నారు ఃఖీూ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్. తెలంగాణలో శాసనమండలి



కొనసాగాలంటే.. అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలంటున్నారు. లోక్ సభలో, శాసనసభలో నామినేటెడ్ ఆంగ్లో ఇండియన్ సభ్యులను మోదీ ప్రభుత్వం తొలగించడంతో రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల సంఖ్య 119కి తగ్గిందన్నారు వినోద్. ప్రస్తుతం రాష్ట్రంలో మండలి రాజ్యాంగం ప్రకారం లేదని, ఎవరైనా కేసు వేస్తే మండలి రద్దు అవుతుందన్నారు. తెలంగాణ శాసనమండలి ఉనికికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని వినోద్ సూచిస్తున్నారు.రాజ్యాంగం ప్రకారం కనీసం తెలంగాణ శాసనమండలిలో 40 మంది సభ్యులు ఉండాలనే నిబంధన ఉల్లఘించినట్లు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ విషయం లేవనెత్తి ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే వెంటనే శాసన మండలి రద్దు అయ్యే అవకాశం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో శాసనమండలి ఉనికి ప్రమాదంలో పడుతుందన్నారు. రాష్ట్రంలో శాసన మండలి కొనసాగాలంటే ఎమ్మెల్యేల సంఖ్య పెరగాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారని, శనివారం నాటి ఇద్దరు సీఎంలు కలిసి తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపునకు కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచించారు. విభజన చట్టంలోని 26 సెక్షన్ ప్రకారం తెలంగాణలో ఎమ్మెల్యేల సంఖ్య 153కి, ఏపీలో అసెంబ్లీ సీట్లను 225కు పెంచాల్సి ఉందన్నారు. అసెంబ్లీ సీట్లను పునర్ విభజన చేయాలని కోరితే కేంద్రం స్పందించలేదని ఆరోపించారు. తెలంగాణ సర్కార్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి.. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగేలా చేస్తుందా..? లేక మండలి రద్దవుతుందా..? అనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వినోద్ కామెంట్స్ వెనుక ఉన్న మర్మమేంటీ..? ఇప్పుడే రద్దు అంశం ఎందుకన్న దానిపైనా తెగ చర్చ నడుస్తోంది.

## ప్రిలిమ్స్ ఫెయిలైన అభ్యర్థులు నిరుత్సాహపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

విజయం సాధించే వరకు ప్రయత్నాన్ని విరమించకపోవడాన్ని ఒక వ్యాపకంగా పెట్టుకున్నవారు ఎప్పటికైనా విజయతీరాలకు చేరతారని తన ట్వీట్ లో పేర్కొన్నారు. తెలంగాణలో జూన్ 9వ తేదీన గ్రూప్–1 ప్రిలిమ్స్ జరగడం తెలిసిందే. ఈ పరీక్షకు 3.20 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసినట్టు టీజీపీఎస్సీ ఇవాళ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## మణికొండలోని కేవ్ పబ్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్ అమ్మకం..

**నార్కోటిక్స్ బృందం దాడి**

**డీజే ఆపరేటర్‌తో కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్న పబ్ నిర్వాహకులు**

**50 మందిలో 24 మందికి పాజిటివ్**

**అసలు సూత్రధారులు ఎవరన్న కోణంలో దర్యాప్తు**

రాష్ట్రం నుంచి డ్రగ్స్‌ను సమూలంగా తరిమికొట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ వినియోగదారులు, సరఫరాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. తాజాగా, హైదరాబాద్ మణికొండలోని కేవ్ పబ్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో టీజీ న్యాబ్, రాయదుర్గం ఎస్‌వోటీ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందిని అదుపులోకి తీసుకుని పరీక్షలు నిర్వహించగా వారిలో 24 మంది డ్రగ్స్ తీసుకున్నట్టు తేలింది. వారిని విచారించగా డీజే ఆపరేటర్‌తో కలిసి పబ్ నిర్వాహకులే డ్రగ్స్ విక్రయించినట్టు తేలింది. దీంతో దీని వెనకున్న అసలు సూత్రధారులు ఎవరన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్‌ను కూల్చడానికి ఆ రెండు పార్టీలు కుట్ర పన్నాయి

**హైదరాబాద్:** అవినీతి సంపాదనతో ఆ నాడు కేసీఆర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గొప్ప, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రాహుల్ గాంధీకి లేఖ రాసే అర్హత లేదన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ నిర్వాకంతో పదవులు పోయాయని గులాబీ పార్టీనేత నిరంజన్ రెడ్డి లెటర్ రాయాలన్నారు. నిరంజన్ రెడ్డి కృష్ణా నదిని కూడా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఆయన అవినీతి అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రధాన మంత్రి పదవి కాళ్లదగ్గరకు వచ్చినా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వదులుకున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. ఆరెండు పార్టీలు అంబేద్కర్ ఆయాశయాలను కాలరాస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రం లో ఆరు గ్యారంటీల అమలు, ప్రజా పాలన సాగుతుందనని కాంగ్రెస్ లోకి వస్తున్నారని తెలిపారు. ఆ రోజు 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ , బీజేపీ నాయకులకు విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. అంబేద్కర్, రాజ్యాంగంపై వాళ్లకు విలువలు ఉంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిందే వారే కదా అని నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల్లోనే కూలి పోతుందన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకొని కాంగ్రెస్‌ను కూల్చాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. రాజ్యాంగాన్ని నిలబెట్టడం కోసమే తమ ప్రయత్నమని మంత్రిజూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## ధరణి... మారని ధోరణి




**నిజామాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి అక్రమాల పుట్టగా తయారయింది. అందుకే కాంగ్రెస్ సర్కార్ ధరణి ప్రక్షాళన చేపట్టింది. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. అయితే భూ సమస్యలు పరిష్కరించేందుకు పారదర్శకంగా ధరణి పోర్టల్‌ను తీర్చిదిద్దినా ..వివిధ దశల్లో దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే దాదాపు 61,019 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. వరుస ఎన్నికలకు తోడు రెవెన్యూ అధికారుల బదిలీ, కొత్తగా వచ్చిన అధికారులు వీటి పరిష్కారానికి అంతగా ఆసక్తి చూపక పోవడంతో దరఖాస్తుల సంఖ్య పేరుకుపోయింది. కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. ఫైల్స్ అన్నీ తిరిగి వెనక్కి పంపించేస్తున్నారు మరోపక్క ధరణి సమస్యలను పరిష్కరించాలని సమీక్షలు నిర్వహిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.వ్యవసాయ భూముల రక్షణకు తీసుకువచ్చిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారింది. అయితే ఇందులో మార్పులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చట్టంలోనే కాదు దానిని అమలు చేసే అధికారుల్లో అక్రమార్కులు తయారయ్యారు. అందులోని లోసుగులను అనుకూలంగా మల్చుకొని రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు ప్రతి స్లాట్ బుకింగ్ కు ఒక రేటుగా నిర్ణయించి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా అధికారులు దండుకుంటున్నట్లు తెలిసింది. కిందిస్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారి వరకు పైసలిస్తేనే పనులు జరుగుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల వీణవంక రెవెన్యూ కార్యాలయంలో ఓ మహిళ అమెరికాలో ఉండగా ఆమెకు చెందిన 22 గంటల భూమిని ఫోర్జరీ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ధరణి ఆపరేటర్ భూమి కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు అయింది . ఈ విషయంలో తహశీసిల్దార్ తిరుమల రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,ధరణి ఆపరేటర్ అరుణ్ లను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.ధరణి సెక్షన్లో కొన్ని జిల్లాలలో అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో రాజకీయ నేతలు, దళారులు, వ్యాపారులకు మాత్రమే పనులు స్మూత్‌గా సాగుతున్నాయి. సామాన్యులకు చుక్కెదురే అవుతుంది. నెలల తరబడి [illegible] దు. అసలు సమస్య ఏమిటో ఎవరు చెప్పరు. ఐదు గుంటల కోసం స్లాట్ బుక్ చేస్తే చేయరాదు అంటూ కొర్రీలు పెట్టి వారి దగ్గర డబ్బులు గుంజుతారు.కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. ఫై?ల్స్ అన్నీ తిరిగి వెనక్కీ పంపించేస్తున్నారు. శాసన సభ ఎన్నికల సమయంలో కొన్ని జిల్లాలకు కలెక్టర్లు మారారు. కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా ధరణి దరఖాస్తులను తిరిగి వెనక్కీ పంపించేస్తుంటారు. అలాగే రెవెన్యూ ఉన్నతాధికారులు మారినప్పుడు కూడా ఇలానే జరుగుతోంది. ఇప్పటి వరకూ కలెక్టర్లు మారినప్పుడల్లా ఫై?ల్స్ తిరిగి పంపిండంతో తహసీల్దారు స్థాయిలో ధరణి దరఖాస్తులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాయి.తెలంగాణ పరిధిలో అనేక జిల్లాలలో వేలసంఖ్యలో భూ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. ఈ క్రమంలో ధరణి దరఖాస్తుల అమోదం, తిరస్కరణలకు సంబంధించి కలెక్టర్లకు మాత్రమే ఉన్న అధికారాలను విభజించారు. మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి తహసీల్దార్లు నాలుగు రకాల మాడ్యూళ్లకు సంబంధించిన దరఖాస్తులు పరిష్కరిస్తున్నారు. అసైన్డ్ భూములతో పాటు అన్ని రకాల వారసత్వ బదిలీ ప్రక్రియలు, భూ సమస్యలకు సంబంధించిన వినతులు, తదితర సమస్యలను తహసీల్దార్లు పరిశీలించనున్నారు. మరికొన్ని సమస్యలను ఆర్డీవో పరిష్కరించనున్నారు. ధరణిలో తప్పొప్పుల సవరణ, నిషేధిత జాబితా, దస్త్రాల ఆధునికీకరణ తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను మండల, జిల్లా స్థాయిలోనే పరిష్కరించేలా అదేశాలిచ్చినా? ఫలితం లేకుండా పోతుంది.

# కోట్ల రూపాయల మోసం

**నోయిడా:** నోయిడాకు చెందిన ఓ ముఠా రూ.2,500తో ఫోన్ డేటా కొనుగోలు చేసి దేశ వ్యాప్తంగా కోట్ల రూపాయల ఘరానా మోసానికి దిగింది. ఆదివారం ఈ ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. నోయిడాలోని ఫేక్ కాల్ సెంటర్‌ను వేల కోట్ల రుణాల కుంభకోణంలో వందలాది మందిని మోసం చేయడానికి ఉపయోగించినట్లు పోలీసులు తెలిపారు.

ఫేక్ బీమా పాలసీలు, లోన్స్ అమ్మిన తొమ్మిది మంది మహిళలు సహా 11 మందిని అరెస్టు చేశారు. ఇద్దరు మాజీ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఏజెంట్లు ఆధ్వర్యంలో నోయిడాలోని సెక్టార్ 51లో కాల్ సెంటర్‌ని ఒక సంవత్సరం నడిపారు. రుణాలు, బీమా పాలసీలపై అధిక రాబడిని ఇస్తామని నమ్మించారు. అలా దేశవ్యాప్తంగా చాలా మందిని ఈ ఉచ్చులోకి దింపి మోసం చేశారు. ఈ ముఠా సూత్రధారులైన ఆశిష్, జితేంద్రలు 9 మంది మహిళలను కాల్ సెంటర్ ఎగ్జిక్యూటివ్‌లుగా నియమించుకున్నారు.

వారు పాలసీలను విక్రయిస్తారు. అనుమానం రాకుండా



వేర్వేరు నంబర్లతో ఫోన్లు చేసేవారు. ఇందుకోసం ఫేక్ ఆధార్ కార్డులు ఉపయోగించి సిమ్‌లు కొనుగోలు చేశారు. వీరి సంస్థ కమీషన్ ఆధారంగా పని చేసేది. ఎంత మంది వ్యక్తులకు పాలసీలు చేయిస్తే అంత ఎక్కువ డబ్బు వస్తుందని ఎర చూపేవారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ డెబిట్ కార్డును అద్దెకు తీసుకుని ఛీటింగ్‌కి పాల్పడ్డారు. ఇలా సమకూరిన నగదును కాజేయటానికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ డెబిట్ కార్డును వాడారు. కర్ణాటకలో నివసిస్తున్న వ్యక్తి పేరుతో రూ.10 వేలు అద్దె చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇలా వచ్చిన డబ్బు అరవింద్ పేరుతో ఉన్న పీఎన్బీ డెబిట్ కార్డులోకి వెళ్లేది. స్కామ్ బాధితుల నుంచి వచ్చిన డబ్బు ఆశిష్ కుమార్, జితేంద్ర తీసుకోవడానికి డెబిట్ కార్డులను ఉపయోగించేవారు. పోలీసుల విచారణలో ఆశిష్ ఉపయోగించిన బ్లాక్ డైరీ దొరికింది. అరెస్టయిన వారిలో కీలక నిందితులు ఆశిష్ కుమార్ అలియాస్ అమిత్, జితేంద్ర వర్మ అలియాస్ అభిషేక్ ఉన్నారు. కాల్ సెంటర్‌లో పని చేస్తున్న మహిళల్లో నస్నేహ, దివ్య, సూర్తి, సుమన్, మహి, సోనియా, శ్వేత, పూజ, అనన్య ఉన్నారు. వీరంతా తమ పేర్లు మార్చుకుని కస్టమర్లతో ఫోన్లో మాట్లాడేవారు. వీరందరినీ అదుపులోకి తీసుకుని నోయిడా పోలీసులు కస్టడీకి పంపారు.

# కమనీయం, రమణీయం.. జగన్నాథుడి రథోత్సవం

**భువనేశ్వర్:** ఒడిశాలోని పూరీలో విశ్వప్రసిద్ధ జగన్నాథుడి రథయాత్ర ఆదివారం కోలాహలం నెలకొంది. ఆ రాష్ట్రంతో పాటు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో పూరీ వీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఒడిశాలోని పూరీ జగన్నాథుడి రథయాత్ర కనులపండువగా జరుగుతోంది. ఒడిశాతోపాటు దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పూరీ ఆలయానికి తరలివస్తున్నారు. జై జగన్నాథ్, హరిబోల్ నామస్మరణతో పూరీ విధులన్నీ మార్మోగుతున్నాయి. 53 ఏళ్ల తరువాత పూరీ జగన్నాథుడి రథయాత్ర రెండు రోజులపాటు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున రత్నసింహాసనంపై చతుర్ధామూర్తులు కొలువు దీరారు. అనంతరం జగన్నాథుడిని అలంకరించారు. మంగళహారతి, మైలం, అబకాశ, తిలకధారణ, గోపాల వల్లభ సేవల తర్వాత 10 గంటలకు నేత్రోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహరా చేశారు. సాయంత్రం 4 గంటలకు సారథులు, అశ్వాలు అమర్చి తాళ్లు కట్టి 5 గంటలకు బలభద్రుని తాళధ్వజ రథం లాగారు. తర్వాత దేవీ సుభద్ర దర్పదళన్ అనంతరం పురుషోత్తముని నందిఘోష్ రథం తల్లి సన్నిధి వెళ్లింది. యాత్రను విజయవంతం చేయడానికి ఒడిశా సర్కార్ ఘన ఏర్పాట్లు చేసింది.

**తొలిసారి రాష్ట్రపతి రాక..**




ఒడిశాలో ఏటా జరుపుకునే పూరీ రథయాత్రకు రాష్ట్రపతులెవరూ ఇప్పటి వరకు రాలేదు. తొలిసారిగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ రఘుబర్‌దాస్‌తో కలిసి రాష్ట్రపతి సుభద్రమ్మ రథం లాగారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంఝి, కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు రథోత్సవానికి హాజరయ్యారు. కాగా రాష్ట్రపతి స్వరాష్ట్రం ఒడిశానే కావడం విశేషం. పూరీ వీధుల్లో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మూడంచెల భద్రత నడుమ బలగాలు గస్తీ కాస్తున్నాయి.

## కోల్‌కతా కమిషనర్, డీసీపీపై కేంద్ర హెూం శాఖ క్రమశిక్షణా చర్యలు




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, గవర్నర్ సీవీ ఆనంద్ బోస్‌కు మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఎన్నికల అనంతరం చెలరేగిన హింసాకాండలో బాధితులు తనను కలుసుకోకుండా కోల్‌కతా పోలీసులు అడ్డుకున్నారంటూ గవర్నర్ గత వారంలో కేంద్ర హెూం శాఖకు నివేదిక సమర్పించారు. దీనిపై కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్, డీసీపీ ఇందిరా ముఖర్జీపై ఎంహెచ్ఏ క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది. ఐపీఎస్ అధికారులు గవర్నర్ కార్యాలయం ప్రతిష్టను దిగజారుస్తున్నారని, ఉద్దేశపూర్వకంగానే ప్రవర్తనా నియమావళికి పాల్పడుతున్నారని గవర్నర్ తన నివేదికలో హెూం శాఖకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల అనంతర హింసాకాండ బాధితులు తనను కలుసుకోవాలని అనుకోవడంతో తాను అంగీకరించానని, అయినప్పటికీ తనను కలుసుకోకుండా పోలీసులు వారిని అడ్డుకున్నారని ఎంహెచ్ఏకు ఆయన నివేదించారు. కాగా, గవర్నర్ సమర్పించిన సమగ్ర నివేదక ఆధారంగా ఐపీఎస్ అధికారులపై చర్యలను ఎంహెచ్ఏ చేపట్టిందని, ఇందుకు సంబంధించిన లేఖ ప్రతులను జూలై 4న మమతా బెనర్జీ ప్రభుత్వానికి పంపిందని అధికారులు తెలిపారు. కాగా, రాజ్‌భవన్ కార్యాలయం వద్ద నియమించిన పోలీసులు అధికారులపై కూడా గవర్నర్ తన నివేదికలో ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. గత ఏప్రిల్-మేలో గవర్నర్ కార్యాలయంపై తప్పుడు ఆరోపణలు చేసేలా ఒక మహిళా ఉద్యోగిని పోలీసులు ప్రోత్సహించినట్టు సీవీ బోస్ పిరాదు చేశారని చెబుతునారు.


# అధ్యక్ష బరిలో ఉండేది నేనే.. గెలిచేదీ నేనే



అమెరికా అధ్యక్ష బరిలో నుంచి తప్పుకునేదే లేదని ప్రస్తుత ప్రెసిడెంట్, డెమొక్రాట్ అభ్యర్థి జో బైడెన్ స్పష్టం చేశారు. అధ్యక్షుడిగా తనకంటే మెరుగైన అభ్యర్థి ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. దేవుడు దిగి వచ్చి చెబితే తప్ప పోటీ నుంచి తప్పుకోబోనని తేల్చి చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసేదీ తానే.. ట్రంప్ ను మళ్లీ ఓడించేది తానేనని ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం (అమెరికా కాలమానం) ఏబీసీ న్యూస్ టీవీకి ఇచ్చిన స్పెషల్ ఇంటర్వ్యూలో బైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 2020 ఎన్నికల సమయంలోనూ తాను ఓడిపోతానని ప్రచారం జరిగిందని గుర్తుచేశారు. అప్పుడు డొనాల్డ్ ట్రంప్ ను ఓడించి అధ్యక్ష బాధ్యతలను చేపట్టానని, ఇప్పుడు కూడా మరోసారి ట్రంప్ పై గెలుస్తానని చెప్పారు. మరో నాలుగేళ్ల పాటు అమెరికన్లకు సేవ చేసే సామర్థ్యం తనకు ఉందని వివరించారు. తన ఆరోగ్యంపై జరుగుతున్న ప్రచారాన్ని, తన జ్ఞాపకశక్తి, మానసిక ఆరోగ్యంపై రిపబ్లికన్లు చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. మానసికంగా, శారీరకంగా తాను ఫిట్ గా ఉన్నానని తేల్చి చెప్పారు. తనకు ఎలాంటి వైద్య పరీక్షలు అవసరంలేదన్నారు. రిపబ్లికన్ల ఆరోపణల నేపథ్యంలో బైడెన్ ఆరోగ్యంపై కొంతమంది ప్రజల్లో అనుమానం రేకెత్తిందని యాంకర్ చెబుతూ.. అలాంటి వారి సందేహాలను తొలగించేందుకు ప్రైవేటుగా వైద్య పరీక్షలు చేయించుకుని, ఫలితాలను ప్రజల ముందు ఉంచే ఆలోచన ఉందా అని అడిగారు. అయితే, అధ్యక్షుడిగా తీరిక లేని పనులతో ప్రతీరోజూ తనకు తానే టెస్టులు పెట్టుకుంటున్నానని, తనకు మరే ఇతర పరీక్షలూ అవసరంలేదని వివరించారు. రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తో జరిగిన తొలి డిబేట్ లో తడబడడంపై బైడెన్ స్పందించారు. అదొక పీడకల అని, నిద్రలేమి, టైట్ షెడ్యూల్ కారణంగా చాలా అలసిపోవడం వల్ల డిబేట్ లో సరిగా పార్టిసిపేట్ చేయలేదని తెలిపారు. ఓవైపు డిబేట్ జరుగుతుండగానే నిద్ర ముంచుకొచ్చిందని, అందుకే ఇకపై రాత్రి 8 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలను చేయొద్దని నిర్ణయించుకున్నట్లు వివరించారు. అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలంటూ సొంతపార్టీ నేతలే డిమాండ్ చేస్తున్నారన్న ప్రచారంపై స్పందిస్తూ.. పార్టీ సీనియర్ నేతలు ఎవరూ తనతో నేరుగా ఆ విషయాన్ని ప్రస్తావించలేదని బైడెన్ స్పష్టం చేశారు. అధ్యక్ష బాధ్యతల నిర్వహణకు తనకంటే మెరుగైన అభ్యర్థి లేరని కుండబద్దలు కొట్టారు. మరో నాలుగేళ్ల పాటు అమెరికన్లకు సేవలందించే శక్తి, సామర్థ్యాలు తనకున్నాయని వివరించారు.

# బాలికను కిడ్నాప్ చేసి.. కదులుతున్న కారులో సామూహిక అత్యాచారం

జైపూర్: ఇద్దరు వ్యక్తులు ఒక బాలికను కిడ్నాప్ చేశారు. కదులుతున్న కారులో ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక పేరెంట్స్ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజస్థాన్‌లోని సిరోహి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు 17 ఏళ్ల బాలికను ఆమె ఇంటి నుంచి కిడ్నాప్ చేశారు. కదులుతున్న కారులో సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆ బాలికను ఆమె ఇంటి వద్ద వదిలేశారు. కాగా, బాధిత బాలిక ఈ విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మేజిస్ట్రేట్ సమక్షంలో బాలిక వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు. పోక్సో చట్టంతో పాటు



పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను వన్నా రామ్, దశరథ్‌గా పోలీసులు గుర్తించారు. వారి కోసం వెతికి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## వీధి గొడవలో కాల్పులు.. బంగ్లా పైనుంచి చూస్తున్న మహిళకు తగిలిన బుల్లెట్

**ఢిల్లీలోని దయాళ్ పూర్ లో ఘటన**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**

**ఇద్దరి అరెస్టు.. పరారీలో కాల్పులు జరిపిన యువకుడు**

వీధిలో గొడవ జరుగుతుంటే ఓ మహిళ బంగ్లా పైనుంచి చూసింది.. కింద కొట్లాడుకుంటున్న యువకులలో ఒకడు తుపాకీతో కాల్పులు జరిపాడు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బుల్లెట్ గురితప్పి బంగ్లాపై ఉన్న మహిళకు తాకింది. నార్త్ ఢిల్లీలోని దయాళ్ పూర్ లో శనివారం చోటుచేసుకుందీ ఘటన. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని బ్రిజ్ పురికి చెందిన హాశీం, బబ్లూల మధ్య జరిగిందీ గొడవ. హాశీం ఇటీవల బబ్లూకు 17 వేలు అప్పు ఇచ్చాడు. తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బబ్లూ శనివారం దయాళ్ పూర్ లో హాశీంకు తారసపడ్డాడు. దీంతో తన డబ్బు తిరిగివ్వాలని అక్కడే గట్టిగా నిలదీశాడు. ఇది కాస్తా ఇద్దరి మధ్య గొడవకు దారితీసింది. ఇద్దరూ గొడవపడుతుండగా బబ్లూ అనుచరులు కమ్రూల్, సుహేల్, సమ్రూన్ అక్కడికి చేరుకున్నారు. నలుగురూ కలిసి హాశీంపై దాడికి దిగారు. వీధిలో అరుపులు వినిపించడంతో ఏం జరుగుతోందని పక్కనే ఉన్న బిల్డింగ్ పైనుంచి ఓ మహిళ (48) తొంగిచూసింది. ఇంతలో కోపం పట్టలేక కమ్రూల్ తన దగ్గరున్న తుపాకీ తీసి హాశీంపై కాల్పులు జరపగా.. బుల్లెట్ మిస్ ఫైర్ అయి నేరుగా మహిళను తాకింది. దీంతో కుప్పకూలిన మహిళను ఆమె కుటుంబ సభ్యులు హుటాహుటిన జీటీబీ ఆసుపత్రికి తరలించారు. కాల్పులు జరిపిన తర్వాత కమ్రూల్ మిగతా వారితో కలిసి అక్కడి నుంచి పారిపోయారు. హాశీం ఫోన్ కాల్ తో అక్కడికి చేరుకున్న పోలీసులు.. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. బబ్లూతో పాటు మరో యువకుడిని అరెస్టు చేశామని, కాల్పులు జరిపిన నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు చెప్పారు. నిందితుల ఇళ్లల్లో సోదా చేయగా.. ఓ నాటు తుపాకీ దొరికిందని వివరించారు. కాల్పుల్లో గాయపడిన మహిళ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

## సహజీవనం చేస్తున్న మహిళకు నిప్పంటించిన వ్యక్తి

**ముంబై:** మహిళతో సహజీవనం చేస్తున్న వ్యక్తి తన ఊరికి వెళ్లి మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇది తెలిసిన ఆమె నిలదీయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో సహజీవనం చేస్తున్న మహిళపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. మహారాష్ట్రలోని



థానేలో ఈ సంఘటన జరిగింది. భర్త నుంచి విడిపోయిన 32 ఏళ్ల మహిళ కొన్నేళ్లుగా ఒక వ్యక్తితో కలిసి సహజీవనం చేస్తున్నది. థానేలో వాగ్లే ఎస్టేట్ ప్రాంతంలోని ఒక ఇంట్లో వారిద్దరూ కలిసి జీవిస్తున్నారు. కాగా, ఆ వ్యక్తి తన సొంతూరుకు వెళ్లి మరో మహిళను పెళ్లి చేసుకున్నాడు. జూలై 5న ఈ విషయం గురించి ఆ వ్యక్తి, సహజీవనం చేస్తున్న మహిళ మధ్య గొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన అతడు ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. మరోవైపు ఈ విషయం తెలిసిన పోలీసులు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 109(1) కింద ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ కోలుకుంటున్నదని తెలిపారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.


## కుట్ర వల్లే హత్రాస్ తొక్కిసలాట.. కొందరు విషం చల్లి పారిపోయారన్న భోలే బాబా లాయర్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో కుట్ర జరిగిందని భోలే బాబా తరుపు న్యాయవాది ఏపీ సింగ్ తెలిపారు. సుమారు 15 మంది వ్యక్తులు విషం చల్లి తొక్కిసలాటను ప్రేరేపించి పారిపోయారని ఆరోపించారు. జూలై 2న భోలే బాబా సత్సంగం కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో సుమారు 123 మంది భక్తులు మరణించారు. ఆయన తరుపు న్యాయవాది ఏపీ సింగ్ దీని గురించి మీడియాతో మాట్లాడారు. తొక్కిసలాట జరగడానికి కొందరు కుట్రదారులు ప్లాన్ చేశారని ఆరోపించారు. 'హృదయ విదారకమైన సంఘటన జరిగింది. కుట్రలో 15 నుంచి 16 మంది పాల్గొన్నారు. గుర్తుతెలియని కొన్ని వాహనాలు తొక్కిసలాట జరిగిన ప్రదేశంలో ఉన్నాయి' అని అన్నారు. కాగా, సుమారు 10 నుంచి 12 మంది వ్యక్తులు భక్తులపై విషం చిమ్మారని లాయర్ ఏపీ సింగ్ ఆరోపించారు. 'మహిళలు పడిపోయారని, ఊపిరి ఆడక చాలామంది చనిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారు (కుట్రదారులు) అక్కడి నుంచి పారిపోయారు. సిట్, హత్రాస్ ఎస్పీ దర్యాప్తు చేస్తున్నారు. ఆ వాహనాలను గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకోవాలి. అంతా ప్లాన్డ్‌గా జరిగింది' అని అన్నారు. మరోవైపు భోలే బాబాపై కేసు నమోదు కావడంపై న్యాయవాది ఏపీ సింగ్ స్పందించారు. తన క్లయింట్ ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. అందుకే ముందస్తు బెయిల్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని పీటీఐతో అన్నారు.

## ద్రవిడ మోడల్ హత్యా రాజకీయాల మోడల్‌గా మారింది : తమిళిసై

తమిళనాడు బీఎస్పీ చీఫ్ కే ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యోదంతంపై బీజేపీ నేత తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. ద్రావిడ మోడల్ ఇప్పుడు హత్యా రాజకీయాల మోడల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. హత్యా రాజకీయాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. తమిళనాడులో




హత్యా రాజకీయాలు పెరుగుతున్నాయని, ఇంత జరుగుతున్నా సీఎం స్టాలిన్ మౌన ముద్ర దాల్చారని ఆరోపించారు. ఈ హత్యపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. కల్తీ సారా ఘటనతో ప్రజలు మృత్యువాత పడిన కళ్లకురుచిని స్టాలిన్ ఎందుకు సందర్శించలేదని తమిళిసై ప్రశ్నించారు. ఆర్మ్‌స్ట్రాంగ్ వంటి నేత మరణిస్తే ఆయనకు నివాళులు అర్పించేందుకు కూడా స్టాలిన్ రాలేదంటే ఇక్కడకు వచ్చేందుకు ఆయన భయపడ్డారని అర్థమవుతోందని ఆమె ఆరోపించారు. కాగా, బీఎస్పీ తమిళనాడు అధ్యక్షుడు ఆర్మ్ స్ట్రాంగ్ శుక్రవారం రాత్రి పెరంబూరులోని తన ఇంటికి సమీపంలో హత్యకు గురయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు బైకులపై వచ్చి ఆయనను హత్య చేశారు. మరోవైపు తమిళనాడు బీఎస్పీ చీఫ్ కె ఆర్మ్‌స్ట్రాంగ్‌కు ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం బీఎస్పీ జాతీయ సమన్వయకర్త ఆకాశ్ ఆనంద్‌తో కలిసి తమిళనాడు రాజధాని చెన్నైకి చేరుకున్న మాయావతి.. అక్కడి నేరుగా ఆర్మ్‌స్ట్రాంగ్ నివాసానికి చేరుకున్నారు.

మంగళవారం,
జూలై 09 2024
వాస్తవ తెలంగాణ



## పెదాలు నల్లగా మారి ఇబ్బంది పెడుతున్నాయా..



మామూలుగా చాలా మందికి పెదవులు నల్లగా ఉంటాయి. కేవలం పురుషులకు మాత్రమే కాకుండా స్త్రీలలో కూడా ... ఇబ్బంది పెడుతూ ... లవాట్లు లేకపోయిన ప్పటికీ పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి. కొందరికి మాత్రం పెదవులు ఎరుపుగా పింక్ కలర్ లో ఉంటాయి. నల్ల పెదాలు ఉన్నవారు పెదాలను పింక్ కలర్ , రెడ్ కలర్లోకి మార్చుకోవడం కోసం ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. కొందరు వంటింటి చిట్కాలు పాటిస్తే ఇంకొం దరు బ్యూటీ ప్రొడక్టులను ఉపయోగిస్తూ ఉంటారు. అయినప్పటికి కొన్ని కొన్ని సార్లు ఫలితం లభించదు. మరి అలాంటప్పుడు పెదాలు ఎరుపు రంగులోకి మారాలంటే ఎలాంటి చిట్కాలు పాటించాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రతిరోజు బీట్రూట్ ను పెదాలకు రాయడం వల్ల పెదవులు పింక్ కలర్ లోకి మారుతాయి. అంతేకాకుండా అద్భుతమైన నిగారింపు కూడా వస్తుంది. కీరా కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా అందానికి కూడా ఉపయోగపడుతుంది. కీరా కేవలం డార్క్ సర్కిల్స్ పోగొట్టుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని అనుకుంటారు. పెదాల నల్లదనాన్ని పోగొట్టేందుకు కూడా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి వల్ల పెదాలకు లాభం కలుగుతుంది. కీరా రసాన్ని రోజూ పెదాలకు రాయడం వల్ల నెమ్మదిగా పెదాలు పింక్ కలర్ లోకి మారుతాయి. మన శరీరంలో మిగిలిన చర్మంతో పోల్చుకుంటే పెదాలపై ఉండే చర్మం చాలా సెన్సిటివ్గా ఉంటుంది. అలాంటి పదాలు పట్టించుకోకపోతే నెమ్మదిగా నిలబడి పోతుంటాయి. అయితే పంచదార కూడా పెదాలపై దూరం చేయడానికి బాగా ఉపయోగపడుతుంది. పంచదార తో తరచుగా మీ పెదాలను స్క్రబ్ చేస్తూ ఉండడం వల్ల ఎరుపురంగు ఒక పెదాలు మీ సొంతం చేసుకోవచ్చు. పెదాలకు మాయిశ్చరైజర్ చాలా అవసరం. దీనివల్ల పెదాలు పగలకుండా ఉంటాయి. నల్లబడవు. ముఖానికి రాసినట్టే పెదాలకు కూడా రోజూ మాయిశ్చరైజర్ రాస్తుండాలి.



## ఖాళీ కడుపుతో జ్యూసులు తాగుతున్నారా?

మనలో చాలా మంది ఉదయం అల్పాహారం మానేసి ఖాళీ కడుపుతో జ్యూస్ లు తాగుతుంటారు. తాజా పండ్ల రసం రుచికరమైనది, అలాగే అందులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కానీ ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల అనేక దుష్ప్రభావాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో జ్యూస్ లను తీసుకుంటే ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో జ్యూస్‌లను తీసుకోవడం వల్ల పండ్ల రసంలో ఉండే ఆమ్లం దంతాల ఎనామెల్ ను క్షీణింపజేస్తుంది. అంతేకాకుండా దీని వల్ల పళ్ళు కూడా సున్నితంగా మారతాయి. ఉదయం ఖాళీ కడుపుతో పండ్ల రసాలు తీసుకోవడం వల్ల పండ్లలో ఉండే ... సహాయపడుతుంది. అలాగే ఖాళీ కడుపుతో ... ఫైబర్ శరీరానికి అందక మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. షుగర్ వ్యాధిగ్రస్తులు పండ్ల రసాలను ఉదయం తీసుకోవడం మంచిది కాదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. అలాగే అధిక బరువు సమస్యతో బాధపడేవారు కాదు కడుపుతో ఎట్టి పరిస్థితులలో జ్యూస్ తాగకూడదట. ఇలా తాగితే అందులో ఉండే కేలరీలు బరువును పెంచే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉదయం జ్యూస్ తాగడం అస్సలు మంచిది కాదు. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల అసిడిటీ, కడుపు నొప్పి, వికారం, వాంతులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు ఖాళీ కడుపుతో జ్యూస్ తీసుకోవడం మంచిది కాదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. జ్యూస్ లలో పోషకాలు తక్కువగా ఉంటాయి. పండ్లు లేదా కూరగాయలు తినడం వల్ల లభించే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు జ్యూస్ లో అంతగా ఉండవు. ఖాళీ కడుపుతో జ్యూస్ తాగడం వల్ల శరీరం ఈ పోషకాలను సరిగ్గా శోషించుకోలేకపోతుంది. అయితే ఖాళీ కడుపుతో జ్యూస్ బదులుగా నీళ్ళు తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. అలాగే రాత్రంతా నిద్రపోయిన తర్వాత, శరీరం డీహైడ్రేట్ అవుతుంది. అలాంటప్పుడు ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల శరీరానికి తగినంత నీరు అందుతుంది. శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరు మూత్రపిండాల కు సహాయపడి, శరీరంలోని విషాలను మూత్రం ద్వారా బయటకు పంపుతుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల జీర్ణ అగ్ని ప్రేరేపించబడుతుంద. అలాగే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల మలబద్ధకం రాకుండా ఉండటానికి సహాయపడుతుంది. చాలా జ్యూస్ లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు పెరగడానికి దంత సమస్యలకు దారితీస్తుంది.

కాగా జ్యూస్ లో నీటి శాతం తక్కువగా ఉంటుంది, ఖాళీ కడుపుతో హైడ్రేషన్ కోసం నీరే మంచి ఎంపిక అని చెప్పవచ్చు. కాగా జ్యూస్ తయారీ సమయంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు నశించే అవకాశం ఉంది.

## ఈ పండుతో ఎన్నో రోగాలు మాయం?



గుండెకు మేలు చేసే ఈ పండుతో ఎన్నో రోగాలు మాయం ?మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం ఖచ్చితంగా చాలా ముఖ్యం. ఎందుకంటే ఫైబర్ బ్లడ్ లిపిడ్లు, రక్తపోటు ఇంకా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవన్నీ కూడా గుండె జబ్బుల ప్రమాదాన్ని ఈజీగా తగ్గిస్తాయి. పైగా ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు చాలా తక్కువ. ఇది బరువు తగ్గడంలో కూడా చాలా బాగా సహాయపడుతుంది.విటమిన్ సి కలిగిన స్టార్ ఫ్రూట్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాలు కలిగిన పండు. విటమిన్ సి అధికంగా ఉండే ... కాల క్యాన్సర్‌లతో సహా అనేక ఆరోగ్య పరిస్థితుల నుండి రక్షించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ స్టార్ ఫ్రూట్ విటమిన్లు, మినరల్స్ మరియు ఫైబర్ అధికంగా ఉండే పండు. దీన్ని గుండె, జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, పనితీరుకు మేలు చేస్తుంది. ఒక పెద్ద స్టార్ ఫ్రూట్‌లో 3.5 గ్రాముల ఫైబర్ అనేది ... కి కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే అధిక ఫైబర్ ఆహారం తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, ఇన్ఫ్లమేటరీ ... నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో ఫ్లేవనాయిడ్స్, ప్రోయాంతోసైనిడిన్స్, బి-కెరోటిన్, గల్లిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో వివిధ రకాల మొక్కల సమ్మేళనాలు ఉన్నాయి. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల శరీరం సహజ యాంటీఆక్సిడెంట్ రక్షణను మెరుగుపరుస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.స్టార్ ఫ్రూట్ ఒక ఉష్ణమండల పండు. ఇవి దక్షిణ అమెరికా, దక్షిణ ఫ్లోరిడా వంటి ప్రపంచంలోని ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇండియాలో కూడా మనం ఆన్లైన్ ద్వారా ఈ పండుని ఆర్డర్ చేసుకోవచ్చు.

## మౌత్ వాష్ రోజు వాడుతున్నారా?



మౌత్ వాష్.. బ్రష్ చేశాక ఓరల్ హెల్త్ కోసం వినియోగించే లిక్విడ్ ప్రొడక్ట్. నోటిని శుభ్రపరిచేందుకు, శ్వాసను ఫ్రెష్ గా ఉంచేందుకు, బ్రషింగ్ ద్వారా జరగని పూర్తి మౌత్ క్లీన్ కు హెల్ప్ చేస్తుంది. బ్యాక్టీరియాను చంపి నోటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులోని ఫ్లోరైడ్ పళ్లను బలపరచి.. దంతక్షయాన్ని నివారిస్తుంది. ఆస్ట్రింజెంట్స్ నోటిలోని టిష్యూ టైట్ గా ఉండేలా చేస్తాయి. నోటిలో చికాకు, మంటను తగ్గిస్తాయి. అయితే ప్రతిరోజూ మౌత్ వాష్ వినియోగించడం ఆరోగ్యకరమేనా? లేక సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయా? అంటే దుష్ప్రభావాలు ఎక్కువే అంటున్నారు నిపుణులు. 1. పొడిబారుతున్న నోరు: ఆల్కహాల్ ఆధారిత మౌత్ వాష్‌లు నోటి కణజాలాన్ని డీహైడ్రేట్ చేయడం ద్వారా పొడిబారడానికి కారణమవుతాయి. కాబట్టి ఆల్కహాల్ లేని మౌత్‌వాష్‌లను ఉపయోగించండి, ప్రత్యేకించి మీకు జిరోస్టోమియా ఉంటే నిపుణుల సలహా ఇదే. 2. నోటి చికాకు, మంట: స్ట్రాంగ్ యాంటిసెప్టిక్స్, ఆల్కహాల్ శ్లేష్మ పొరలను చికాకు పెడుతాయి. దీన్ని నివారించడానికి మౌత్‌వాష్‌లను ఎంచుకోండి. సెన్సిటివ్ నోరు కలిగి ఉంటే ఆల్కహాల్ లేనిది చూజ్ చేసుకోండి. 3. రుచిలో మార్పు: క్లోరెక్సిడైన్ వంటి పదార్థాలు రుచిలో తాత్కాలిక మార్పును కలిగిస్తాయి. ఇలా జరిగితే.. వేరే మౌత్ వాష్‌కు మారడం లేదా ప్రత్యామ్నాయాల కోసం దంతవైద్యుడిని సంప్రదించడం మంచిది. 4. దంతాలు, నాలుకపై మరకలు: క్లోరెక్సిడైన్ కలిగి ఉన్న మౌత్‌వాష్‌ల దీర్ఘకాలిక ఉపయోగం.. దంతాలు, నాలుకపై గోధుమ రంగు మరకలకు కారణం అవుతుంది. అందుకే వీటిని ప్రిస్క్రైబ్ చేసిన విధంగా మాత్రమే ఉపయోగించాలి. నార్మల్ టీత్ క్లీనర్ గా వాడాలి. 5. సెన్సిటివిటి పెరుగుదల: ఆల్కహాల్ వంటి పదార్థాలు సున్నితమైన నోటి కణజాలం ఉన్న వ్యక్తులలో సెన్సిటివిటి పెంచుతాయి. అందుకే ఆల్కహాల్ లేని ఫార్ములేషన్‌లను... సెన్సిటివ్ మౌత్ కోసం లేబుల్ చేయబడిన వాటిని ఎంచుకోండి. 6. వికారం: అనుకోకుండా లేదా ఉద్దేశపూర్వకంగా మౌత్ వాష్ మింగేయడం వల్ల వికారం, వాంతులు, జీర్ణశయాంతర సమస్యలు వస్తాయి. అందుకే అలాంటి తప్పిదం జరగకుండా మౌత్ వాష్ ను ఎప్పుడూ ఉమ్మివేయాలి.

## నోటితో శ్వాస తీసుకుంటే ఆరోగ్యం అంతే



మనం తీసుకునే శ్వాస శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. అందుకే లైఫ్ లాంగ్ శ్వాస మీదనే జీవించే మనం సరిగ్గా తీసుకుంటున్నామా లేదా అనేది నిర్ధారించుకోవడం ముఖ్యం.నోటి ద్వారా బ్రీతింగ్ తీసుకోవడం హెల్త్ పై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తుండగా.. ముక్కుతో శ్వాస పాజిటివ్ గా పనిచేస్తుంది. జీవితాన్ని మార్చేసే ప్రభావాలను కలిగి ఉంటుంది. అది ఎలాగో చూద్దాం. 1. మన ముక్కు వాస్తవానికి నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ఆక్సిజన్ తీసుకోవడాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాదు నైట్రిక్ ఆక్సైడ్ వాసోడైలేటర్‌గా పనిచేస్తుంది. అంటే ఇది రక్త నాళాలను విస్తృతం చేస్తుంది. ఈ విస్తృత రక్త నాళాలు మెరుగైన రక్త ప్రవాహాన్ని అనుమతిస్తాయి. శరీరం అంతటా ఎక్కువ ఆక్సిజన్ వ్యాపిస్తుంది. 2. ముక్కుతో తీసుకునే శ్వాస లోతైన, డయాఫ్రాగ్మాటిక్ శ్వాసను ప్రోత్సహిస్తుంది, ఇది మెరుగైన ...కి దారితీస్తుంది. నాసికా గాలి ప్రవాహం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గురకను తగ్గిస్తుంది. మరింత ప్రశాంతమైన నైట్ స్లీప్ కు దోహదం చేస్తుంది. 3. మైండ్ డిస్టర్బ్ అయినప్పుడు డీప్ బ్రెత్ తీసుకోవాలని చెప్తారు నిపుణులు. ఎందుకంటే ఇలా ముక్కు ద్వారా తీసుకునే శ్వాసతో.. బ్రెయిన్ కు రక్త ప్రవాహం పెరుగుతుంది. యాక్టివ్ అయిపోతుంది. అంతేకాదు మెమొరీ, జ్ఞాపక శక్తి, తెలివితేటలు, సామర్థ్యం పెరుగుతాయి. 4. నైట్రిక్ ఆక్సైడ్ రక్త నాళాలను రిలాక్స్ చేస్తుంది. రక్త ప్రవాహాన్ని సాఫీగా మారుస్తుంది. దీని అర్థం గుండెపై తక్కువ ఒత్తిడి ఉంటుంది. రక్తపోటును తగ్గిస్తుంది. తక్కువ బీపీ అంటే మీరు ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్నారని సంకేతం. 5. మీరు ఇక భరించలేను అనే పరిస్థితిని ఎదుర్కున్నప్పుడు డీప్ బ్రీత్ తీసుకోండి. దీనివల్ల పారాసింపథటిక్ నాడీ వ్యవస్థ సక్రియం అవుతుంది. బాడీ రెస్ట్ రెస్పాన్స్... ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతంగా అనిపిస్తుంది. 6. ముక్కు ఫిల్టర్‌గా పని చేస్తుంది. దుమ్ము, అలెర్జీ కారకాలు, వ్యాధికారకాలను ట్రాప్ చేస్తుంది. ముందుగా చెప్పినట్లు ముక్కు శ్వాస ఉత్పత్తి చేసే నైట్రిక్ ఆక్సైడ్, యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థకు మరింత మద్దతు ఇస్తుంది. 7. ముక్కు ద్వారా తీసుకునే శ్వాస బాడీ వెయిట్ సరిగ్గా మెయింటైన్ చేయడంలోనూ కీలక పాత్రను పోషిస్తుంది. ఎందుకంటే ముక్కు శ్వాసతో ముడిపడి ఉన్న లోతైన, మరింత నియంత్రిత శ్వాస కడుపు ఫుల్ గా ఉందనే ఫీలింగ్ కలిగిస్తుంది. ఫుడ్ తీసుకోవడాన్ని తగ్గించేందుకు వీలు అవుతుంది. దీంతో బరువు పెరిగే అవకాశం ఉండదు. 8. బాల్యంలో పిల్లలు ముక్కు ద్వారా తీసుకునే శ్వాస దవడ, ముఖ ఎముకల ఆరోగ్యకరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. అయితే జలుబు కారణంగా ముక్కు పూర్తిగా మూసుకుపోయినప్పుడు నోటి ద్వారా శ్వాస తీసుకోవాల్సి వస్తుంది. దీనివల్ల బాడీలో ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం వల్ల కలిగే లాభాలను కోల్పోతాం. ముఖ్యంగా నోస్ బ్రీత్ గాలిని ఫిల్టర్ చేస్తుంది. నాసికా మార్గం గుండా వెళ్తున్నప్పుడు వేడిగా, తేమగా మారుస్తుంది. కానీ నోటి ద్వారా శ్వాస తీసుకున్నప్పుడు ఈ ఫిల్టర్ జరగదు. పైగా ఇలా శ్వాస తీసుకోవడం వల్ల నోరు పొడిబారుతుంది. బ్యాడ్ స్మెల్ కూడా ప్రొడ్యూస్ అవుతుంది. అంతేకాదు బ్రెయిన్ కు ఆక్సిజన్ సప్లై తగ్గిపోయి అయోమయంగా, లేజీగా, అవిశ్రాంతంగా ఉంటారు. ఇలా జరగకుండా ఉండాలంటే.. అలెర్జీ కారకాలు ఎక్స్ పోజ్ కావడాన్ని తగ్గించడం మంచిదని అంటున్నారు నిపుణులు. ఇది నాసికా రద్దీ, వాపును తగ్గిస్తుంది. ముక్కు ద్వారా శ్వాస తీసుకునే అవకాశం ఉంటుంది.





# జై హనుమాన్‌లో హనుమంతుడిగా మెగా హీరో.?

ఈ
ఏడాది
హనుమాన్
సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రోడ క్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం.
అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఎవరంటూ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో మొదట హనుమంతుడిగా టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి కనిపించబోతున్నట్లు.. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో కనిపించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హనుమాన్ నిర్మాత చైతన్యరెడ్డి హనుమాన్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డితో కలిసి ఆమె నిర్మించిన చిత్రం 'డార్లింగ్'. అశ్విన్‌రామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా చైతన్యరెడ్డి విలేకరులతో ముచ్చటించారు. డార్లింగ్ మూవీతో పాటు హనుమాన్ సినిమాపై రిపోర్టర్‌లు ప్రశ్నలు అడుగగా.. ఆమె సమాధానమిస్తూ.. జై హనుమాన్ సినిమాలో హనుమంతుడి పాత్ర ఎవరు నటిస్తారనే విషయం మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మా జర్నీని మొదలుపెట్టించింది హనుమానే, ఆయన వల్లే ముందుకు వెళ్తున్నామని చైతన్యరెడ్డి అన్నారు. ఆయన తన పాత్రలో ఏ హీరోని చూడాలనుకుంటే ఆ హీరోతోనే సినిమా జరుగుతుంది అయితే నా పర్సనల్ ఫస్ట్ ప్రిఫరెన్స్ మాత్రం రామ్ చరణ్ కి ఉంటుంది లేదా ఆయన తండ్రి చిరంజీవి నటించిన బాగుంటుందని ఆమె అన్నారు. ఇప్పుడే 'జై హనుమాన్' ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. 'హను-మాన్'ని మించేలా ఈ సినిమా ఉంటుంది. ఇందులో హనుమంతుడి పాత్ర ఎవరు చేస్తారనేది ఆ హనుమంతుడే డిసైడ్ చేస్తారు' అని చైతన్యరెడ్డి చెప్పారు.

# డబ్బింగ్ పనుల్లో తారక్ దేవర

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్‌లో రోల్‌లో నటిస్తోన్న చిత్రం దేవర కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవర రెండు పార్టులుగా విడుదల కానుండగా.. పార్టు 1 సెప్టెంబర్27 న గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఏదో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతూ అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. దేవర డబ్బింగ్ కార్యక్రమాల్లో బిజీగా ఉందని ఇప్పటికే ఓ అప్‌డేట్ బయటకు వచ్చిందని తెలిసిందే. తాజాగా వన్ ఆఫ్ ది సపోర్టింగ్ రోల్ పోషిస్తోన్న హిమజ ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేసింది. హిమజ డబ్బింగ్ సెషన్‌లో స్టిల్ ఒకటి ఇన్ స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. తన పాత్రకు డబ్బింగ్ చెప్పుకుంటున్నట్టు తెలియజేసింది హిమజ. మరోవైపు దేవర షూటింగ్ కూడా జెట్ స్పీడ్‌లో కొనసాగుతోంది. దేవర నుంచి అనిరుధ్ రవిచందర్ కంపోజ్‌లో ఇప్పటికే లాంఛ్ చేసిన ఫియర్ సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తూ.. మిలియన్లకుపైగా వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మరోవైపు గ్లింప్స్ కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జాన్వీకి దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



# లేడి పోలీస్‌లో ప్రియాంక మోహన్

స్టార్ హీరో నాని నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు మూవీ నుంచి ప్రియాంక అరుళ్ మోహన్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రియాంక మోహన్ లేడి పోలీస్ చారులత పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని - వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మరోసారి 'డాన్' కాంబినేషన్?

హీరో శివకార్తికేయన్ దర్శకుడు శిబి చక్రవర్తి మరోమారు కలిసి పని చేయనున్నారు. 2022లో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'డాన్' చిత్రం సూపర్‌డూపర్ హిట్ సాధించింది. కలెక్షన్లపరంగా నిర్మాతకు భారీగా లాభాలు తెచ్చిపెట్టింది. ఇందులో ఎస్‌జే సూర్య ఓ ముఖ్యపాత్ర పోషించారు. ఇపుడు ఈ 'డాన్' కాంబో మరోమారు రిపీట్ కానుందని కోలీవుడ్‌లో వర్గాల సమాచారం. శివకార్తికేయన్ 24వ సినిమాగా తెరకెక్కనున్న ఈ సినిమాకు 'బాస్' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్టు, రష్మిక మందన్నాను హీరోయిన్‌గా ఎంపిక చేయనున్నట్టు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన చేయనున్నారు. ఈ చిత్రం తర్వాత ప్రస్తుతం విజయ్‌తో గోట్ సినిమా చేస్తున్న వెంకట్ ప్రభు దర్శకత్వంలో చ%ాఖ%25 చిత్రంలో నటించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం శివకార్తికేయన్ నటిస్తున్న రెండు చిత్రాలు విడుదల కావాల్సి ఉంది.
వీటిలో ఒకటి రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించిన 'అమరన్' ఒకటి. ఈ సినిమాను సెప్టెంబరు 27వ తేదీన విడుదల చేయనున్నారు. ఇందులో సాయిపల్లవి హీరోయిన్. అలాగే, ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించారు. ఈ సినిమా చిత్రీకరణ పనులు శరవేగంగా సాగుతుండగా హీరో శివకార్తికేయన్ తన 24వ చిత్రంపై దృష్టిని కేంద్రీకరించారు.






# పెళ్లాం అపరిచితురాలు అయితే.. ఆసక్తికరంగా ప్రియదర్శి 'డార్లింగ్' ట్రైలర్

టాలీవుడ్ యువ నటుడు ప్రియదర్శి, నభా నటేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'డార్లింగ్'. ఈ సినిమాకు అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తుండగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాను జూలై 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పెళ్లి చేసుకొని పారిస్‌కి హనీమూన్‌కు వెళ్లాలని గోల్ పెట్టుకున్న యువకుడు ఒక యువతిని పెళ్లి చేసుకోగా ఆ యువతికి స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ (అపరిచితుడు మూవీలో విక్రమ్ లాగా) ఉంటుంది. అయితే స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ ఉన్న అమ్మయిన చేసుకున్న అతడు భార్య చేతిలో కీలు బొమ్మగా ఎలా మారాడు. చివరికి ఏం అయ్యింది అనేది సినిమా స్టోరీ. పెళ్లి చూపులు, కీడకోలా ఫేమ్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల, మోయిన్, శివా రెడ్డి, మురళీధర్ గౌడ్, కళ్యాణి రాజ్, సునీత మనోహర్, ముళ్లపూడి రాజేశ్వరి, అభిజ్ఞ, జీవన్, కృష్ణ తేజ, విష్ణు, సంజయ్ స్వరూప్, రఘుబాబు, ప్రియాంక, స్వప్నిక, శివరంజని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## బిజినెస్

# టీసీఎస్.. ఇన్ఫోసిస్‌లకు భారీ లబ్ధి

## టాప్-10లో ఎనిమిది సంస్థల ఎం-క్యాప్ రూ.1.83 లక్షల కోట్లు వృద్ధి!

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.83 లక్షల కోట్లు వృద్ధి చెందింది. దేశీయ ఐటీ దిగ్గజాలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ భారీగా లబ్ధి పొందాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 963.87 పాయింట్లు (1.21 శాతం) లబ్ధి పొందింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.38,894.44 కోట్లు పెరిగి రూ.14,51,739.53 కోట్లకు చేరుకుంది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.33,320.03 కోట్ల వృద్ధితో రూ.6,83,922.13 కోట్ల వద్ద స్థిర పడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.32,611.36 కోట్లు పుంజుకుని రూ.21,51,562.56 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.23,676.78 కోట్ల లబ్ధితో రూ.8,67,878.66 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,950.99 కోట్ల వృద్ధితో రూ.6,42,524.89 కోట్లకు పెరిగింది. హిందుస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.16,917.06 కోట్లు పెరిగి రూ.5,98,487.89 కోట్ల వద్ద నిలిచింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.10,924.13 కోట్ల లాభంతో రూ.5,41,399.95 కోట్లకు చేరుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.9,995.57 కోట్లు పెరిగి రూ.7,67,561.25 కోట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.26,970.79 కోట్ల పతనంతో రూ.12,53,894.64 కోట్లతో సరి పెట్టుకున్నది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.8,735.49 కోట్ల నష్టంతో రూ.8,13,794.86 కోట్లకే పరిమితమైంది. గతవారం ట్రేడింగ్ ముగిశాక రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఎల్ఐసీ, హిందుస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ నిలిచాయి.




### రూ.4 వేలకుపైగా పెరిగిన వెండి.. గోల్డ్ ఎంత పెరిగిందంటే..



దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా తగ్గుతూ, పెరుగుతూ వచ్చిన బంగారం వెండి ధరలు నేడు (జులై 7న) స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో గత వారం రోజుల్లో వెండి రేటు ఏకంగా రూ.4600 పెరుగగా, అదే సమయంలో గోల్డ్ 100 రూపాయలు పెరిగింది. పుత్తడి ధరలు ఎక్కువగా హెచ్చుతగ్గులకు లోనయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.73,800 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,650కి చేరుకుంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 73,950కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 67,800కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్ల వివరాలను ఇప్పుడు చుద్దాం.

### అదానీ వర్సెస్ బిర్లా



దేశీయ సిమెంట్ రంగంలో గడిచిన కొన్నేళ్లలో కొనుగోళ్లు, టేకోవర్ల ట్రెండ్ ఊపందుకుంది. ముఖ్యంగా దక్షిణాదిలో కొనుగోళ్ల విషయంలో ప్రధానంగా రెండు కంపెనీల మధ్యనే పోటీ నడుస్తోంది. ఒకటి గౌతమ్ అదానీకి చెందిన అదానీ సిమెంట్స్. మరొకటి కుమార మంగళం బిర్లాకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్. వ్యాపార విస్తరణతోపాటు మార్కెట్‌పై పట్టుకోసం ఇరు వర్గాలు పోటాపోటీగా దక్షిణాదిలోని సిమెంట్ కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయి. అల్ట్రాటెక్ ఈ మధ్యనే ఇండియా సిమెంట్స్‌లో 23 శాతం వాటాను రూ.1,900 కోట్లకు కొనుగోలు చేయగా.. అంతకు కొన్ని వారాల క్రితం అదానీ సిమెంట్‌లో భాగమైన అంబుజా సిమెంట్.. హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్‌లో 100 శాతం వాటాను రూ.10,420 కోట్లకు చేజిక్కించుకుంది. అంతకంటే ముందే అల్ట్రాటెక్.. బీకే బిర్లా గ్రూప్‌నకు చెందిన కేశోరామ్ సిమెంట్‌ను హస్తగతం చేసుకుంది. బిర్లాకు చెందిన అల్ట్రాటెక్ దేశంలోనే అతిపెద్ద సిమెంట్ కంపెనీగా ఉంది. కాగా, స్విట్జర్లాండ్‌కు చెందిన సిమెంట్ దిగ్గజం హోల్సిమ్ నుంచి అంబుజా సిమెంట్స్, ఏసీసీలో మెజారిటీ వాటాను 1,050 కోట్ల డాలర్లకు కొనుగోలు చేయడం ద్వారా 2022లో అదానీ గ్రూప్ సిమెంట్ తయారీ రంగంలోకి ప్రవేశించింది. తద్వారా దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ కంపెనీగా అవతరించింది. అప్పటి నుంచే మార్కెట్‌లో అగ్రస్థానం కోసం బిర్లా, అదానీ మధ్య పోటీ ప్రారంభమైంది. అది సిమెంట్ రంగంలో కొనుగోళ్లు, విలీనాల ట్రెండ్‌కు బాటలు వేసింది. ఉత్పత్తి సామర్థ్యంతోపాటు మార్కెట్ వాటా పెంపు కోసం ఈ రెండు కంపెనీలు వ్యూహాత్మక కొనుగోళ్లకు పాల్పడుతున్నాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు.

# డబ్బులు ఎక్కడ పడితే అక్కడ పెట్టుబడులు పెట్టొద్దు

సంపాదించడం పెద్ద కష్టమేం కాకపోవచ్చు. ఆ వచ్చిన సంపదను కాపాడుకోవడమే పరీక్ష. లాభాల వేటలో పెట్టుబడి సూత్రాలు మరిచిపోతే అసలుకే ఎసరొస్తుంది. ఎందుకు ఇన్వెస్ట్ చేస్తున్నామన్న సంగతి విస్మరిస్తే.. ఆ అవసరం తీరకపోగా, కొత్త సమస్య పుట్టుకురావొచ్చు. పొదుపు మంత్రం దీక్షగా పఠించాలి. మదుపు తంత్రం నిక్కచ్చిగా ప్రయోగించాలి. అప్పుడే.. ఇన్వెస్టర్లు బ్లాక్ బస్టర్ లాభాలు చవిచూడగలుగుతారు. కాకలు తీరిన ఆర్థికవేత్తలు కూడా కొన్నిసార్లు పెట్టుబడి దోవలో పక్కదారి పడుతుంటారు. బీకామ్‌లు, సీఏలు చదవని వ్యక్తుల మాటేమిటి? దండిగా సంపాదించే ఉద్యోగంలో కుదురుకోగానే ఏదో ఇన్వెస్ట్ చేయాలన్న తపన పుడుతుంది. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవడం మంచిదే! కానీ, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోకుండా చేసే ఇన్వెస్ట్‌మెంట్ అక్కరకు రాని చుట్టం లాంటిదే! అందుకు ఉదాహరణే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సామ్యూల్ కథ. ఇంజినీరింగ్ అయిపోగానే అతనికి సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. రెండేండ్లు తిరిగేసరికి మంచి హైక్ మీద వేతనం అమాంతం పెరిగింది. మ్యూచువల్‌ఫండ్స్ ఎస్ఐపీ కట్టడం మొదలుపెట్టాడు. ఎనిమిదేండ్లు గడిచాయి. 22 శాతం వరకు రిటర్న్స్ వస్తున్నాయని పొంగిపోయాడు. సామ్యూల్‌కు కొత్త ఆలోచన రాకపోతే.. అతని పెట్టుబడి పక్కాగా మేలైన ఫలితాన్నే ఇచ్చేది. సజావుగా సాగుతున్న సామ్యూల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రణాళికను రాజారామ్ సలహా భగ్నం చేసింది. అతగాడు ప్లాటు కొన్నానని, విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని స్నేహితుడితో చెప్పాడు. ఆ మాట విన్నప్పటి నుంచి సామ్యూల్ బుర్రను పురుగు



తొలచడం మొదలైంది. అదేరోజు రాత్రి రాజారామ్‌కు ఫోన్ చేసి.. అతను ప్లాట్ తీసుకున్న వెంచర్‌లో మరేదైనా ప్లాట్ ఉందేమో అడిగాడు. ఉందన్నాడు రాజారామ్. మర్నాడు స్నేహితుడితో వెళ్లి ప్లాట్ చూసొచ్చాడు. వాస్తు బాగుంది. పెట్టిన రూపాయికి మరో రూపాయి లాభం వస్తుందని నమ్మాడు. ప్లాట్ కొనడానికి సరిపడా డబ్బులు లేవు. ఎనిమిదేండ్లుగా సిస్టమేటిక్‌గా కూడబెట్టిన మ్యూచువల్‌ఫండ్స్‌ను బ్రేక్ చేసి ఆ మొత్తాన్ని ప్లాట్ కొనుగోలుకు వెచ్చించాడు. ఆరేండ్లు గడిచాయి. ఆ ప్లాట్ అమ్మకానికి పెట్టాడు సామ్యూల్. పెట్టిన పెట్టుబడికి రెండింతలు వచ్చింది. పొంగిపోయాడు. కొలీగ్స్‌కు పార్టీ ఇచ్చాడు. ఈ పెట్టుబడి స్టోరీ ఇక్కడికి ముగిసిపోలేదు. అంతలా పొంగిపోతున్న సామ్యూల్ వారం తర్వాత ఓ ఆర్థికవేత్తను కలిశాడు. ఆయనేదో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ చెబుతుంటే.. భూమ్మీద పెడితే ధోకా ఉండదనీ, ఆరేండ్లలో నాకు రూపాయికి రెండు రూపాయలు గిట్టుబాటు అయిందని చెప్పుకొచ్చాడు. 'డబుల్ అవ్వడం బాగానే ఉంది.. రిటర్న్స్ ఎంత వచ్చాయో చెబుతారా?' అని అడిగాడు ఆర్థికవేత్త. ఎలా లెక్కించాలో తెలియక తికమకపడుతున్న సామ్యూల్‌తో.. పన్నెండు శాతం అన్నాడు. 'అంతేనా!' అన్నట్టుగా చూశాడు. 18 నుంచి 20 శాతం రిటర్న్స్ వస్తున్న మ్యూచువల్‌ఫండ్స్ మొత్తాన్ని తీసుకొని.. కొన్న స్థలం మీద తనకు వచ్చింది పన్నెండు శాతం లాభమేనని తెలిసి అవాక్కయ్యాడు సామ్యూల్. అక్కడితో కథ ఒడిసినా బాగుండేది. అతని ప్లాట్ కొన్న వ్యక్తి సగం సొమ్ము చెక్కు రూపంలో ఇచ్చాడు. మిగతా సగం నగదుగా చెల్లించాడు. తను వైట్ మనీతో కొన్న ప్లాటు అమ్మితే వచ్చిన లాభం అంతా బ్లాక్ మనీగా చేతికి అందింది. ఆ మొత్తాన్ని వైట్‌గా ఎలా మార్చుకోవాలో తెలియక రోజుల తరబడి సతమతమయ్యాడు. ఒక సామ్యూల్ కథ చదివి భూముల మీద పెట్టుబడి పెట్టొద్దని నిర్ణయానికి వస్తే.. మళ్లీ పొరబాటు పడ్డట్టే! ఎప్పుడు, ఎక్కడ, ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోవడం చాలా అవసరం. ప్రతి ఆస్తీ మీ భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేదై ఉండాలి. ఈ ఆస్తి ఉద్దేశం ఇది.. ఈ పెట్టుబడి లక్ష్యం ఇది.. ఇలా దేనికదే పక్కాగా ప్రణాళిక చేసుకోవాలి. ఈ పొలం రిటైర్మెంట్ ప్లాన్ కోసం, ఈ మ్యూచువల్‌ఫండ్స్ కూతురు మెడిసిన్ కోసం, ఈ ఎఫ్‌డీ కొడుకు సెటిల్‌మెంట్ కోసం.. ఇలా ప్లాన్ చేసుకుంటే.. ఎందులో ఎంత ఇన్వెస్ట్ చేయాలో తెలుస్తుంది. ఆస్తుల విషయంలో ఎదుటివారిని చూసి కాపీ కొట్టినా, భావోద్వేగాలకు లోనైనా.. ప్రయోజనం నెరవేరదు. మీకు అలాంటి చికాకులు రావొద్దంటే.. పెట్టుబడి బాటలో పద్ధతిగా నడవండి.

# ప్రతీకారం తీర్చుకున్న భారత్..

# జింబాబ్వేపై ఘనవిజయం




ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా.. జింబాబ్వే చేతిలో తొలి మ్యాచ్‌లో ఎదురైన పరాభావానికి భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో ఘనవిజయం సాధించింది. 235 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే జట్టు.. భారత బౌలర్ల ధాటికి 134 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో.. 100 పరుగుల తేడాతో టీమిండియా విజయఢంకా మోగించింది. దీంతో.. ఈ సిరీస్‌లో చెరో విజయంతో ఇరుజట్లు సమంగా నిలిచాయి. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 234 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (100) శతక్కొట్టడంతో పాటు రుతురాజ్ గైక్వాడ్ (77), రింకూ సింగ్ (48) మెరుపులు మెరిపించడంతో.. భారత్ అంత భారీ స్కోరు చేయగలిగింది. ఇక లక్ష్య ఛేధనలో భాగంగా.. జింబాబ్వే బ్యాటర్లు తడబడటంతో 134 పరుగులకే కుప్పకూలింది. వెస్లీ (43), ల్యూక్ జాంగ్వే (33) మాత్రమే పర్వాలేదనిపించారు. మిగతా ఆటగాళ్లు భారత బౌలర్ల ధాటికి ఎక్కువసేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆరుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం అవ్వగా అందులో రెండు డకౌట్లు ఉన్నాయి.

భారత బౌలర్లలో.. అభిషేక్ శర్మ మినహాయించి మిగతా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేశారు. ప్రత్యర్థి బ్యాటర్లకు పెద్దగా ఆడే అవకాశం ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెట్టారు. అవేశ్ ఖాన్ తన కోటాలో భాగంగా మూడు ఓవర్లు వేసి, కేవలం 15 పరుగులే ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. ముకేశ్ కుమార్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇక రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్‌తో సరిపెట్టుకున్నాడు. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారత యువ ఆటగాళ్లు ఇదే దూకుడు కొనసాగిస్తే.. సిరీస్ భారత్ కైవసం అవుతుంది. మరి.. మిగతా మ్యాచ్‌ల్లో ఎలా రాణిస్తారో చూడాలి.

స్కోర్లు:

**భారత్: 234/2 (20)**

**జింబాబ్వే: 134/10 (18.4)**

### 2028 ఒలింపిక్స్‌లో రోహిత్, విరాట్ ఆడతారని చెప్పిన ద్రవిడ్..



దాదాపు 13 ఏళ్ల నిరీక్షణ తర్వాత టీమిండియా ప్రపంచకప్ సాధించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెటర్లకు క్రికెట్ అభిమానులు బ్రహ్మరథం పట్టారు. దేశ ప్రధాని మోదీ కూడా క్రికెటర్లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురితో ఆసక్తికరంగా మాట్లాడారు. కాగా, టీమిండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ 2008 ఒలింపిక్స్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు క్రికెట్‌కు చోటు లేదు. కానీ, ప్రస్తుతం ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగమైంది. ఈ విషయం మాకు చాలా సంతోషం కలిగిస్తోంది. అందుకు ఎంతో గర్వపడుతున్నాం. 2028లో లాస్ ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్స్‌లో భారత జట్టు తరఫున రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా పాల్గొంటారు. ఆ టోర్నీలో వారు అద్భుతంగా ఆడతారని ఆశిస్తున్నా- అంటూ ప్రధాని మోదీ ముందు ద్రవిడ్ వ్యాఖ్యానించాడు. ద్రవిడ్ మాటలకు కోహ్లీ తల కిందకు వంచుకుని కాసేపు నవ్వుకున్నాడు.

## స్పోర్ట్స్

### రోహిత్ కెప్టెన్సీకి జై.. ఆ ఐసీసీ టోర్నీల్లో కప్పు మనదే..!




భారత జట్టును విశ్వ విజేతగా నిలిపిన రోహిత్ శర్మ దిగ్గజ కెప్టెన్ అనిపించుకున్నాడు. లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్ ఎంఎస్ ధోనీల తర్వాత టీమిండియా ఐసీసీ ట్రోఫీ కల నిజం చేసిన సారథిగా రికార్డుల్లోకెక్కాడు. జగజ్జేతగా సర్వత్రా ప్రశంసలు అందుకున్న 37 ఏండ్ల హిట్‌మ్యాన్ గురించి బీసీసీఐ సెక్రటరీ జై షా ఆసక్తికర విషయం వెల్లడించాడు. మరో రెండు ఐసీసీ టోర్నీల్లోనూ రోహిత్ కెప్టెన్సీ చేయనున్నాడని ఆదివారం షా వెల్లడించాడు. వచ్చే ఏడాది జరుగబోయే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్, చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు రోహిత్ సారథ్యంలో బరిలోకి దిగుతుందని షా అన్నాడు. 'రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా డబ్ల్యూటీసీ, చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో గెలుస్తుందని నాకు నమ్మకం ఉంది' అని షా తెలిపాడు. విరాట్ కోహ్లీ తర్వాత టీమిండియా పగ్గాలు అందుకున్న రోహిత్ అనతికాలంలోనే జట్టుపై తన ముద్ర వేశాడు. హిట్‌మ్యాన్ సారథ్యంలో భారత జట్టు నిరుడు టెస్టు చాంపియన్‌షిప్, వన్డే వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడింది. అయితే.. ఈ రెండు సందర్భాల్లోనూ రోహిత్ సేన ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడి ట్రోఫీ చేజార్చుకుంది. ముచ్చటగా మూడో ఐసీసీ ఫైనల్ ఆడిన టీమిండియా ఈసారి పట్టు వదల్లేదు. కరీబియన్ గడ్డపై జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో అజేయంగా టైటిల్ పోరుకు దూసుకెళ్లింది. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో 7 పరుగులతో గెలుపొందిన భారత జట్టు 13 ఏండ్ల ట్రోఫీ కలను సాకారం చేసుకుంది.

Editor, printer, published Owned by **CHINTHALA RAMAKRISHNA,** Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 **Phone:** 8499902850 **RNI NO**:TELTEL/2022/81794